నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 8, నవంబర్ 2023 | 16 పేజీలు


# భవిష్యత్ తరాల కోసం పనిచేస్తా

**పేట అభివృద్ధి కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా : జగదీష్‌రెడ్డి**



సూర్యాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త: జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి అని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి సూర్యాపేట బీఆర్ఎస్ అబ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సూర్యాపేటలో రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ నూటికి నూరు శాతం మ్యానిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ దేశంలో బీఆర్ఎస్ మాత్రమే అన్నారు.

2లో

# బిసి ఓట్లపై కాంగ్రెస్ నజర్




ప్రభాతవార్త సూర్యాపేట: ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పక్షాలు బిసిలను తమకు అనుకూలంగా మార్చుకునే పనిలో నిమగ్నమైయ్యారు. రాష్ట్ర జనాభాలో బిసిలు 50శాతం పైచిలుకు ఉండటంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, బిజెపి వారికి సీట్ల కెటాయింపు మొదలుకుని మెనిఫెస్టోలో బిసిలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటిస్తున్నారు. బిజెపి ఒక అడుగు ముందుకు వేసి అధికారంలోకి రాగానే బిసిని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించింది. కేంద్రమంత్రి అమీత్‌షా సూర్యాపేట బిజెపి సభలో ఈ విషయాన్ని ప్రకటించిన సంగతి తెలిసిందే. మంగళవారం హైద్రాబాద్‌లో జరిగిన బిసి సదస్సు లో కూడా ప్రధానమంత్రి నరేంద్రమోడీ బిసిలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

2వ పేజీలో...

**బిసి డిక్లరేషన్ ప్రకటన చేయనున్న కాంగ్రెస్**

**సబ్‌ప్లాన్ ఏర్పాటు యోచన**






# జిల్లాలో 22 నామినేషన్ల దాఖలు

ప్రభాతవార్త సూర్యాపేట: జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో మంగళవారం 22 నామినేషన్లు దాఖలైనట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గంగిరెడ్డి కోటిరెడ్డి, ఉపేందర్ తండు, జాజుల శ్రీకాంత్ ఇండిపండెంట్లుగా నామినేషన్లు వేశారు. కోదాడ నియోజకవర్గంలో బెల్లంకొండ నవీన్ ఇండిపండెంట్‌గా, డా.మల్లబోయిన ఆంజనేయులు ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుండి నామినేషన్ వేశారు. లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి, పిట్టల సైదులు ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. షేక్ అబ్దుల్ మాలిక్ ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ నుంచి రెండు నామినేషన్లు వేశారు.

2వ పేజీలో...

# ఎప్పుడో ఒకసారి నేను సిఎం అవుతా

- మరోసారి సేవ చేసే అవకాశం కల్పించాలి
- నామినేషన్ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన అశేష జనవాహిని
- పార్టీ శ్రేణులు, ప్రజలతో కిక్కిరిసిన నల్లగొండ
- నామినేషన్ సందర్భంగా గడియారం సెంటర్‌లో నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





నల్లగొండ అర్బన్, నవంబర్ 07,ప్రభాతవార్త: నాకు రాజకీయ జన్మనిచ్చిన నల్లగొండ నియోజకవర్గాన్ని నా ప్రాణం ఉన్నంతవరకు మర్చిపోనని నేను కూడా ఎప్పుడో ఒకసారి నల్లగొండ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి అవుతానని కానీ ఆ కోరిక ఇప్పుడు లేదని, ఇప్పుడు ఒకసారి ఖచ్చితంగా ముఖ్యమంత్రిని అవుతానని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఎమ్మెల్యేగా నామినేషన్ వేశారు.

2లో...

# కాంగ్రెస్‌కు ఓట్లేస్తే ఎనకటి కష్టాలు తప్పవు

*అందరికీ దళిత, బిసి బంధు పథకం : భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి*



# ఎప్పుడో ఒకసారి నేను సిఎం అవుతా





మొదటి పేజీ తరువాయి

నామినేషన్ సందర్భంగా జన సంద్రోహం మధ్య నామినేషన్ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ప్రజలతో కిక్కిరిసి పోయింది. నామినేషన్ అనంతరం గడియారం సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి నాకు రాజకీయంగా ఉన్నత స్థానం కల్పించారన్నారు. నల్లగొండ నియోజకవర్గ ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమని పేర్కొన్నారు. చర్మంతో చెప్పులు కుట్టిన వారిరుణం తీర్చుకోలేనిది అన్నారు. మరోసారి గెలిపించి సేవ చేసే అవకాశం కల్పించాలన్నారు. నల్లగొండ అభివృద్ధియే నా ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గత ఎన్నికలలో దత్తతపేరుతో సిఎం కెసిఆర్ నల్లగొండ నియోజకవర్గ ప్రజలను వంచనకు గురిచేశారని విమర్శించారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను సోనియాగాంధీ నెరవేర్చిందన్నారు. త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణరాష్ట్రంలో సిఎం కెసిఆర్ నియంతపాలన సాగిస్తున్నాడని విమర్శించారు. విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే వారి ఇంటికి వెళ్ళి ఉద్యోగాలు ఇస్తామని చెప్తున్నారని ఎద్దేవా చేశారు.రైతులకు, విద్యార్థులకు బతికున్నప్పుడు అందని సహాయం చనిపోయినప్పుడు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ పాలనకు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చినవెంటనే కాంట్రాక్టు ఉద్యోగులు పర్మినెంట్,ఉద్యోగ ఖాళీలన్నింటిని భర్తీ చేస్తామన్నారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు ఒకటో తారీఖున వేతనాలు చెల్లిస్తామన్నారు. ఈఎన్నికలలో సిఎం కెసిఆర్‌ను ఫామ్ హౌస్‌కే పరిమితం చేయాలంటే కాంగ్రెస్‌ని గెలిపించాలని కోరారు. కెసిఆర్ నిజాం నవాబుల వ్యవహరిస్తున్నాడని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కెసిఆర్ కుటుంబం మాత్రమే పడిందన్నారు. ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు అందడం లేదని విమర్శించారు. పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు లేవు.నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వెంటనే 6 గ్యారంటీ స్కీములను ఖచ్చితంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. మంత్రి జగదీష్‌రెడ్డి సంస్కారహీనుడు అని వ్యాఖ్యానించారు. బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టును అడ్డుకున్నారని ధ్వజమెత్తారు. సైకిల్ మీద తిరిగిన మంత్రి జగదీష్‌రెడ్డి రూ.5వేల కోట్లు ఎలా సంపాదించాలని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12కు 12 స్థానాలు గెలుస్తామని ధీమావ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కట్టిన నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్‌లు చెక్కుచెదరలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పార్టీలకతీతంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. అంతకుముందు పతంలోని వెంకటేశ్వర దేవాలయంలో పూజా కార్యక్రమం నిర్వహించి హైద్రాబాద్‌రోడ్డు నుండిభారీగా ర్యాలీగా గడియారం సెంటర్‌కు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిఅధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేములవీరేశం, నల్లగొండపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ మన్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, నల్లగొండ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపిపి మనిమద్ది సుమన్, తిప్పర్తి జెడ్పిటిసి పాశంరామ్‌రెడ్డి, నల్లగొండ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు గడ్డం అనుపరెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకూరి రమేష్,పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిసి ఓట్లపై కాంగ్రెస్ నజర్

మొదటి పేజీ తరువాయి

దీంతో వివిధ రాజకీయ పక్షాలు బిసిలను విస్మరించకుండా ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఒకవైపు ప్రాధాన్యత కల్పిస్తూ మరోవైపు అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలు అన్ని అమలు చేస్తున్నామంటున్నారు. బిఆర్ఎస్ కూడా బిసిలకు సీట్లు ఇవ్వడంతో పాటు పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసింది. బిసిలల్లో పలు కులాలకు లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం మంజూరు చేసిన సంగతి తెలిసిందే. తిరిగి అధికారంలోకి వస్తే బిసిల సంక్షేమానికి మరిని ్న పథకాలు ప్రవేశపెటి ్ట వారి అభివృద్ధికి పాటు పడుతామని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభలో హామీలు ఇస్తున్నారు. బిసిల ఓట్లు ఎన్నికల్లో కీలకం కావడంతో ఆయా పార్టీలు హామీలు ఇస్తూ వరాలు కుర్పిస్తూ ఓట్లు దండుకునే పనిలో నిమగ్నమైయ్యారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అదిష్టానం బిసి ఓట్లపై నజర్ పెట్టింది. బిసిలను ఆకట్టుకునేందుకు పక్కా వుహ్యంతో ముందుకు సాగుతుంది. రా ష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ వర్గాలకు అమలు చేస్తున్న సబ్‌ప్లాన్‌ను బిసిలకు కూడా వర్తింప చేయాలని ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. అధికారంలోకి రాగానే బిసి సబ్‌ప్లాన్ అమలు చేయడంతో పాటు జనగణన కూడా చేపడుతామని హామీ ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్ధమవుతుంది. ఈనెల 10న కామారెడ్డిలో జరగనున్న బిసి గర్జన సభకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో పాటు కర్నాటక ముఖ్యమంత్రి సిద్ద రామయ్య కూడా హాజరవుతున్నారు. బిసి గర్జన సభలో బిసి డిక్లరేషన్ ప్రకటించడంతో పాటు సబ్‌ప్లాన్‌ను అమలు చేస్తామని ప్రకటించనున్నారు. బీహార్ రాష్ట్రంలో బిసి జనగణన అమలు చేసినందున తెలంగాణ రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని గర్జన వేదికగా కాంగ్రెస్ నాయకులు హామీ ఇచే ్చందుకు సమాయత్తం అవుతున్నారు. దీంతో బిసి ఓటర్లను తమవైపు తిప ్పకోవచ్చు అనే ఆలోచనలో ఉన్నారు. బిసి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్ అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించనుందని ఆపార్ ్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఏ కోర్సుల్లో జాయిన్ అయిన బిసి విద్యార్థులకు పూర్తి ఫీజు చెల్లించే విధంగా కాంగ్రెస్ హామీ ఇవ్వనుంది. అధికారంలోని రాగానే ఇచి ్చన హామీలు అన్ని అమలు చేసి తీరుతామని గట్టి నమ్మకాన్ని బిసిల్లో

కల్పించేందుకు కాంగ్రెస్ నాయకత్వం కార్యాచరణ రూపొందించింది. ఈక్రమంలోనే ఎన్నికల్లో పోటీచేసేందుకు బిసి అభ్యర్థులకు టిక్కెట్లు కెటాయించి గెలిపించుకునేందుకు పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లుతున్నారు. బిసిలతో పాటు మైనార్టీలకు కూడా డిక ్లరేషన్ ప్రకటించేందుకు కాంగ్రెస్ సమాయత్తం అవుతున్నట్లు సమాచారం. అధికారంలోకి రాగానే ప్రత్యేక నిధులు కెటాయించి బిసి, మైనార్టీల సంక్షేమానికి పాటు పడేలా కార్యాచరణ రూపొందించనున్నారు. ఏది ఏమైనప్పటికి ఇప్పటికే ఆరు గ్యారెంటీలతో ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నామినేషన్ల ప్రక్రియ పూరి ్త అవగానే బిసి, మైనార్టీ డిక్లరేషన్‌తో ప్రజల ముందుకు వెళ్లి ప్రచారం ముమ్మరం చేయనున్నారు.

## కాంగ్రెస్‌పార్టీలో చేరిన పద్మానగర్‌వాసులు

నకిరేకల్, నవంబర్ 7, ప్రభాతవార్త

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో ఏడవ వార్డు,15, 16 వార్డు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈమేరకు 7వవార్డు పద్మానగర్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే, నకిరేకల్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి వీరేశం పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు.



## జిల్లాలో 22 నామినేషన్ల దాఖలు

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట నియోజవర్గంలో లింగిడి వెంకటేశ్వర్లు ప్రజావాణి, కిరణ్‌కుమార్ చెరకు ధర్మ సమాజ్ పార్టీ నుండి నామినేషన్ వేశారు. వీరా కుమారి మచ్చ ధర్మ సమాజ్ పార్టీ నుండి, మర్రి నేహామియా ఇండిపండెంట్‌గా రెండు నామినేషన్లు దాఖలు చేశారు. గుడిపల్లి మదూకర్‌రెడ్డి యువ తులసీ పార్టీ, పల్లేటి రమేష్ బహుజన ముక్తి పార్టీ నుండి రెండు నామినేషన్లు దాఖలు చేశారు. ముప్పాని లింగారెడ్డి ఇండిపండెంట్‌గా నామినేషన్ వేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో ఏదుళ్ల వీరపాపయ్య ఎంసిపిఐ(యు) పార్టీ నుండి నామినేషన్ వేశారు. గుడిపాటి నర్సయ్య ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నుండి ఒక పార్టీ నామినేషన్ వేశారు, ఇండిపండెంట్‌గా మరో నామినేషన్ వేశారు. దేవరకొండ జనయ్య రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా నుండి నామినేషన్ వేశారని కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. నామినేషన్లు సమర్పించే సమయంలో అభ్యర్థులు నిబంధనలను పాటించాలని కలెక్టర్ కోరారు.

## భవిష్యత్ తరాల కోసం పనిచేస్తా ,పేట అభివృద్ధి కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపా

మొదటి పేజీ తరువాయి

పదేళ్ల క్రితం వలసలతో అగమైన తెలంగాణలో వలసలు నిరోదించి, 30 లక్షల మంది ఇతర రాష్ట్ర కూలీలకు ఉపాది ఇచ్చే స్థాయికి చేర్చిన ఘనత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వానిది అన్నారు. దేశంలో నేటికి 30 నుండి 40 శాతం ప్రజలు ఒక పూట తిండికే పరిమితమై మిగతా పూటలు వస్తులు ఉంటుంటే, మూడు పూటలా ప్రజలకు తిండి పెడుతున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. కోటి ఎకరాల భూమి సాగిలోకి తెచ్చి, కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడిలో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించిందన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే సౌభాగ్యలక్ష్మీ పథకం అమలు చేస్తామని, అర్హులైన వారికి రూ. 400 లకే సిలిండర్, తెల్ల రేషన్ కార్డున్న వారికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమన్నారు. కేసీఆర్ తెచ్చిన పల్లెప్రగతిలో గ్రామాల రూపురేఖలు మారాయని, పట్టణాలకు దీటుగా పల్లెలు అభివృద్ధి చెందాయని అన్నారు. ఆర్టీసీ విలీన ప్రక్రియను నూటిని నూరు శాతం పూర్తి చేసి, పెన్షన్ వర్తింపజేసి విషయాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అమలు చేసేలా కృషి చేస్తానని తెలిపారు. సూర్యాపేటలో జరుగుతున్న అభివృద్ధిని ఇంకా ఇంకా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఎంతైనా ఉందన్న మంత్రి కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అండగా నిలవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిఆర్‌డిఓ కాళిందిని

కట్టంగూర్, నవంబర్ 7, ప్రభాతవార్త



మండలంలోని కురుమర్తి, చెర్వుఅన్నారం, అయిటిపాములలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని సందర్శించారు. ఈసందర్భంగా ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యపు కొనుగోలును, రికార్డులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా కొనుగోలుకు సంబంధించిన రికార్డులను, ట్యాబ్ ఎంట్రీని పరిశీలించి సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ఆరబెట్టిన ధాన్యంను తీసుకురావాలని, మాయిచర్ 17శాతం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. 2023-2024 సీజన్ కొనుగోలును త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. డిఆర్‌డిఓ తనిఖీ సమయంలో డిపిఎం మోహన్‌రెడ్డి, ఎపిఎం చౌగోని వినోద, వెలుగు సిసిలు కారింగుల శంకర్, కొండ మట్టయ్య, సిసిలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: కుందూరు జానారెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 7:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సి పాలిటలోనీ అర్యక్షత్రియ సంఘానికి చెందిన 187 మంది బీఅర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఅర్ఎస్ పార్టీ చేస్తున్న ఎమోసపూరిత హామీలను నమ్మవద్దాని వచ్చే ఎన్నికల్ల కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కృ చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో ముజ్జా శ్రీహరి, ముజ్జా మురళి, చిందే లక్ష్మణ్, ముజా నారాయణ, అక్కయ్యబాబు, కాలే నారాయణ, కరెట్ బ్రహ్మయ్య, ముజ్జా మల్యాద్రి, వెంకట్‌రావు, చిందే గోవిందరావు, ఇతర సంఘం సభ్యులు చేరగా కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, మాజీ ఎడమ కాల్వ వైస్



చైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, వైస్ ఎంపీపీ మాలే అరుణసత్యనారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మిట్టపల్లి వాసులు, యడవల్లి నరేందర్‌రెడ్డి, వెంపటి శ్రీనివాస్, కాలే మస్తాన్‌రావు, ముజ్జా శివరామయ్య, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9, 10 తేదీలలో మిర్యాలగూడలో జిల్లా స్థాయి క్రీడోత్సవాలు

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 7:**

నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి అదేశానుసారం ఈనెల 9, 10 తేదీలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడోత్సవాలను మిర్యాల గూడలో నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) జిల్లా కార్యదర్శి జి.వాసుదేవరావు, ఎస్‌జీఎఫ్ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కొడుమూరు వెంకట్‌రాంరెడ్డిలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా 9వ తేదీన షటిల్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, క్రికెట్ పోటీలను బాల బాలికలకు మిర్యాలగూడలోని క్లిమో స్పోర్ట్స్ ఏరీవా స్టేడియం హౌసింగ్ బోర్డు నందు, 10వ తేదీన బాల్ బ్యాడ్మింటన్ త్రోబాల్ క్రీడోత్సవాలను 14 నుంచి 17 సంవత్సరాల లోపు బాల బాలికలకు అదే స్టేడియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడోత్సవాలలో పాల్గొనే క్రీడాకారులు తమ బోనఫైడ్ సర్టిఫికెట్, ఇంటర్‌మీడియట్ వారైతే తమ పదవ తరగతి మెమోలను తప్పనిసరిగా తీసుతొని ఉదయం 9గంటల వరకు క్రీడా ప్రాంగానికి రావాలని తెలిపారు. మిగితా వివరాలకు ఎస్‌జీఎఫ్ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కొడుమూరు వెంకట్‌రాంరెడ్డి సెల్ నెంబర్ 9440181112 నెంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు. వారి వెంట పీఈటీలు చైతన్యకుమార్, గార్లపాటి శ్యామల తదితరులు ఉన్నారు.

## మునుగోడు భరిలో సిపిఐఎం

**చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త**



మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో సిపిఐఎం పార్టీ బరిలో ఉంటుందని ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు స్పష్టం చేశారు. స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో బూర్గు కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన పార్టీ మండల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసం గించారు. నియోజకవర్గంలో తాగునీరు, సాగునీరు, విద్యా, వైద్యం భూ సమస్యల పరిష్కారం కోసం అన్ని రాజకీయ పార్టీల కన్నా సిపిఎం ముందుండి పోరాడిందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లకు తగిన బుద్ది చెప్పాలన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్, దోనూరి నర్సిరెడ్డి, ఎండి.పాషా, గంగదేవి సైదులు, బండారు నర్సింహా, దోడ యాదిరెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, బత్తుల శ్రీశైలం, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోశిక స్వామి, బత్తుల దాసు, తడక మోహన్, ఉస్కాగుల శ్రీనివాస్, కరుణాకర్, రమేష్, నర్సిరెడ్డి, బలయ్య, రాములు, సుదర్శన్, నందీశ్వర్, ఊషయ్య, యాదయ్య, మధు, శివకుమార్, చీరిక సంజీవరెడ్డి, చింతకింది పాండు, చింతకాయల నర్సింహా, పెద్దులు, లాలయ్య తదితరులున్నారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా పేరెడ్ గ్రౌండ్ వేధికగా ఎమ్మార్పీఎస్ ఆద్వర్యం లో ఈ నెల 11న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొందించిన వాల్ పోస్టర్లను మంగళవారం ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, సీనియర్ నాయకులు ఊదరి వెంకటేష్ మహాజన్, చింతల సాయిలు, ఊదరి శ్యామ్‌సుందర్, ఆరుట్ల లింగస్వామి, ఎర్ర శంకర్, బోదుల లింగస్వామి, బోదుల నరేష్, బోదుల స్వామి తదితరులున్నారు.

## తేరటుపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

**చండూరు/గట్టుపల,7నవంబర్,ప్రభాతవార్త:**



చండూరులోని గట్టుపల్ మండలంలోని తెరటుపల్లిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజి సర్పంచ్ మలిగ శ్రీశైలం అధ్యక్షన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో జడ్పీటిసి కర్నాటి వెంకటేశం పాల్గొని మాట్లాడుతూ మునుగోడు బిఆర్ఎస్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపుకోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని అన్నారు. ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ సమన్వయంతో పని చేసి అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. గృహలక్ష్మి, దళిత బంధు,బిసి బంధు పథకాలు రాలేదని ఎవరూ బాధపడవద్దని మూడోసారి అధికారంలోకి హ్యాట్రిక్ సిఎంగా కెసిఆర్ మళ్లి వస్తారని , పథకాలు నిరంతరం కొనసాగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విరమల్ల శ్రీశైలం, ఎంపిటిసి గొరిగె సత్తయ్య, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షులు మండలి కృష్ణ, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్‌రెడ్డి, ఎత్తారపు మధుసూదన్‌రావు, ఉజ్జిని అనిల్‌రావు, ఏఎంసి డైరెక్టర్ బరిగల అశోక్, సింగం వెంకటేశ్వర్లు, పగిళ్ల భిక్షం,బరిగల లింగయ్య, వార్డు సభ్యులు , పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైన వ్యక్తికి జైలుశిక్ష

**చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మండలం దివీస్ ల్యాబ్ సమీపంలో అంకిరెడ్డిగూడెం స్టేజి వద్ద 2015 సం.రంలో పంతంగి గ్రామానికి చెందిన కడమంచి తిరుమలేష్ తన మోటార్ సైకిల్‌పై అతి వేగాంగా, అజాగ్రత్తగా వెళ్తూ ముందు వెళ్తున్న ఆరెగూడెం గ్రామానికి చెందిన పిల్లలమర్రి శ్రీనివాసులు అనే వ్యక్తిని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురి అయిన శ్రీనివాస్‌ను ఆస్పత్రికి తరలిస్తున్న సమయంలో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న నాటి ఎస్ఐ మల్లీశ్వరీ ధర్యాప్తు ముగింపులో భాగంగా మంగళవారం చౌటుప్పల్ జ్యుడీషియల్ ప్రధమ శ్రేణి న్యాయమూర్తి టి.మహతి వైష్ణవి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతికి కారణమైన తిరుమలేష్‌కు ఆరు నెలల జైలుశిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తిర్పు ఇచ్చినట్లు సిఐ దేవేందర్ తెలిపారు.

## నోముల భగత్ గెలుపు కోసం తల్లి, సతిమణి ప్రచారం

**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 7:**



బీఅర్ఎస్ పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ గెలవాలని నోముల భగత్ తల్లి నోముల లక్ష్మి, సతిమణి నోముల భవానిలు మంగళవారం హాలియాలో ప్రచారం నిర్వహించారు. ఈసంద ర్భంగా హాలియా మున్సిపాలిటీలోని ప్రతి ఇంటింటికి, షాపులకు తిరిగి బీఅర్ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు యడవల్లి విజయేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, చాపల సైదులు, నల్లగొండ సుధాకర్, వడ్డే సతీష్‌రెడ్డి, సురభి రాంబాబు, సైదులు, దుర్గారావు, గడ్డం రమణ, దొరేపల్లి వెంకటేశ్వర్లు, అంజనేయులు, ముత్యంరెడ్డి, హుస్సేన్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## చండూరు ఆర్ఓ కార్యాలయంలో ఇద్దరు అభ్యర్థుల నామినేషన్

**చండూరు,7నవంబర్,ప్రభాతవార్త:**



మునుగోడు నియోజకవర్గం చండూరు ఆర్ఓ కార్యాలయంలో నామినేషన్‌ల కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఇద్దరు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.అర్రూరి వెంకటేశ్వర్లు స్వతంత్ర అభ్యర్థిగా, కె.శివకుమార్ యుగతులసి పార్టీ అభ్యర్థి ఇద్దరు నామినేషన్ దాఖలు చేశారు.

## మందకృష్ణ మాటలు మాదిగ ప్రజలు నమ్మే స్థితిలో లేరు

**చింతపల్లి ప్రభాతవార్త:**

మంద కృష్ణ మాటలు మాదిగ ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్లేష్ మాదిగ అన్నారు. చింతపల్లి మండల ఎమ్మార్పీఎస్ టీఎస్ కమిటీ కమిటీ ఆధ్వర్యంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ చింతపల్లి అధ్యక్షుడు గార్లపాటి నితిన్ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ఎల్లేష్ మాదిగ హాజరై, మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ అసెంబ్లీ అభ్యర్థి రామావత్ రవీంద్ర కుమార్ నాయక్‌కి మద్దతు తెలియజేస్తున్నామని తెలిపారు. నవంబర్ 30న రవీంద్ర కుమార్‌కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మాదిగ ప్రజలకు పిలుపునిచ్చారు. నవంబర్ 8 నుండి మాదిగ వాడల్లో ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రవీంద్ర కుమార్‌ని గెలిపించడానికి కృషి చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ దళితుల పట్ల మాదిగల పట్ల అనేక సంక్షేమా పథకాలకు పురుడు పోసి సంక్షేమం చేస్తూ మాదిగ జాతిని ఆదుకుందన్నారు. మోడీ, మందకృష్ణ మరోసారి మాదిగలను మోసం చేయడానికి హైదరాబాదులో సభ ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నేరడిగొమ్మ మండల అధ్యక్షులు నియోజకవర్గ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు ఉపాధ్యక్షులు మద్దిమడుగు రవి, కొంద్రపల్లి నాగార్జున, రాజు, రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

### -టీఆర్ఎస్వీ కోదాడ నియోజకవర్గం అధ్యక్షుడు పాషా

**మునగాల ప్రభాతవార్త:**

మునగాల మండలం ఆకుపాముల గ్రామంలో కోదాడ నియోజకవర్గం టీఆర్ఎస్వీ, మల్లన్న యువసేన ఆధ్వర్యంలో తెరాస అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ గెలుపుని ఆకాంక్షిస్తూ మంగళవారం గడప గడప ప్రచారాన్ని నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన పథకాలను ప్రజలకకు వివరించారు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేసిన బొల్లం మల్లయ్య యాదవ్‌ని భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని అభ్యర్థించారు. గత ప్రభుత్వాలలో రైతులకి కరెంటు కోతల వల్ల రాత్రిపూట పొలాల దగ్గరికి వెళ్లి పాముకాటు వలన చనిపోయిన సందర్భాలను గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులకి 24 గంటల కరెంటు, రైతు భీమా, రైతు బంధు, ఆడపడుచులకి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్, ఒంటరి మహిళలకి పెన్షన్, వితంతు పెన్షన్, ఆసరా పెన్షన్‌లను, బీడీ కార్మికులకు చేనేత కార్మికులకు అధిక మొత్తంలో ఇస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. విద్యార్థులకు గురుకులాలను ఏర్పాటు చేసే మధ్యతరగతి నిరుపేద కుటుంబాలకు చేయూతనిస్తూ అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకి మధ్యాహ్న భోజనంతో పాటు, ఉదయం పూట అల్పాహార పథకాన్ని



ప్రవేశపెట్టిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. డిసెంబర్ మూడో తారీఖున 100 సీట్ల తోటి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడుతుందని, కోదాడ నియోజకవర్గం నుంచి 50 వేల మెజారిటీతో బొల్లం మల్లయ్య యాదవ్ గెలవబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆకు పాముల సర్పంచ్ కేసగాని వెంకటేశ్వర్లు, పిఏసిఎస్ చైర్మన్ వల్లపు రెడ్డి రామిరెడ్డి, షేక్ దస్తగిరి, రషీద్, యూత్ అధ్యక్షుడు వీరు, టిఆర్ఎస్వీ మునగాల మండల అధ్యక్షుడు బెల్లంకొండ ఉపేందర్, గడ్డం లక్ష్మీనారాయణ, కిట్టు, సాయి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడాలి

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీలో అందరికీ సముచిత స్థానం ఉంటుందని ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చందర్రావులు అన్నారు. మంగళవారం కోదాడ మండలం ఎర్రవరంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ మండల మాజీ అధ్యక్షులు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ బాష బోయిన భాస్కర్‌రావు, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి ఎంపీ ఉత్తమ్ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందరావుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నియంతృత్వ విధానాలకు విసిగిపోయి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో పార్టీ బలోపేతం అవుతుందన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రానున్నాయి అన్నారు. కాగా భాసబోయిన భాస్కరరావుతో పాటు ఆయన అనుచరులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వెంకట



రత్నంబాబు, చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి, ఎండి మహబూబ్ జాని, ముత్తవరపు పాండురంగారావు, గరినే కోటేశ్వరరావుచ కెఎల్ఎన్ ప్రసాద్, వంగవీటి రామారావు, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, అల్తాఫ్ హుస్సేన్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, పందిరి నాగిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు లతీఫ్, రేవూరి వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సస్యశ్యామలం

### -కాంగ్రెస్‌కు ఓటేస్తే రావణకాష్టగా మార్చేస్తుంది

### -ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

**అనంతగిరి ప్రభాతవార్త:**

అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం, వెంకట్రాంపురం, పాత గోల్ తండా, కొత్త గోల్ తండా, అమీనాబాద్, గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మంగళవారం పర్యటించారు. మండల పార్టీ అధ్యక్షుడు గింజుపల్లి రమేష్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సస్యశ్యామలంగా ఉన్నారని తెలిపారు. పేదింటి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి, మైనార్టీ మహిళలకు షాది ముబారక్, రైతులకు రైతుబంధు, వంటరి స్త్రీలకు, వితంతువులకు, దివ్యాంగులకు పెన్షన్లు, అందిస్తున్నటువంటి పథకాలు భారతదేశంఓల ఏ రాష్ట్రం అందించడం లేదని అన్నారు. గ్రామాలు ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండాలని, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామాలు, డంపింగ్ యార్డ్, మిషన్ భగీరథ నీళ్లు, ఇవన్నీ తెచ్చిన ఘనత కేసీఆర్‌కు దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మళ్లీ రావణకాష్టగా మారుస్తారని అన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**అనంతగిరి ప్రభాతవార్త:**



నవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో భాగంగా మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తం పద్మావతి ఆదేశాల మేరకు ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చిన 6 గ్యారెంటీల గురించి ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో ఉత్తమ పద్మావతిని గెలిపించాలన్నారు. గడపగడపకు ప్రచారం చేస్తూ ఆరు గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గద్దె రామారావు, మండల కోశాధికారి ఆకారపు నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు వెంపటి వెంకటేశ్వరరావు, శెట్టి కుటుంబరావు, దాములూరి నరసింహారావు, కంటూ భూమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

### ... బిఆర్ఎస్ పార్టీలో చేరిన 50మంది యువకులు

**దేవరకొండ,7నవంబర్,ప్రభాతవార్త:**

దేవరకొండ పట్టణంలోని 3వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి 50మంది యువకులు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో మంగళవారం పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి రవీంద్రకుమార్ గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, నీల రవికుమార్,అజీమ్ , బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, ఎర్ర కృష్ణ జాంబవ్, అభిషేక్, బొడ్డుపల్లి కృష్ణ, జానీబాబా, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**నడిగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోదాడ కాంగ్రెస్ అభ్యర్థి నల్లమాద పద్మావతిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం చేశారు. కోదాడలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయి వివిధ పార్టీల నుండి పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయ కులు బుతుకూరి వెంకట్‌రెడ్డి, గుండు శ్రీనివాస్, నర్సి రెడ్డి, వెంకట్ రెడ్డి, విజయరామరావు, సురేందర్‌రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో వరికోతలు ప్రారంభం

**నడిగూడెం, నవంబర్ 7 ప్రభాతవార్త:**

మండలంలో వ్యవసాయ బావులు, బోర్ల కింద వరికోతలు ప్రారంభమైయ్యాయి. గత వారం రోజులుగా వరికోతలు ముమ్మరం చేశారు. ఈ ఏడాది జూలై మాసంలో బోర్లు, బావుల కింద వరి సాగు చేశారు. అదునులో సాగు చేయడంతో అనుకున్న సమయానికి వరికోతలు ప్రారంభించారు. వానకాలం సీజన్‌లో వాతావరణంలో మార్పు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక పోవడంతో పంట దిగుబడి తగ్గింది. ఎకరానికి 30 నుంచి 35 బస్తాలు మాత్రమే ధాన్యం దిగుబడి వచ్చింది. 40 బస్తాల వరకు ధాన్యం దిగుబడి వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురైంది. పెట్టిన పెట్టుబడి కూడా పూడే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో మధ్య దళారీలకు ధాన్యం అమ్మాల్సిన పరిస్థితి నెలకొంది. ఒక్కటి రెండు గ్రామాల్లో మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. దీంతో రైతులు మార్కెట్‌కు వెళ్లలేక మధ్య దళారీలచే తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముతున్నారు. వాతావరణంలో మార్పు వర్షాలు సరిగ్గా కురువక పోవడం వరిపైర్లకు తెగుళ్లు సోకడంతో పంట దిగుబడి తగ్గింది. ఇంకా సాగర్ ఎడమ కాలువ కింద వరికోతలు ప్రారంభం కాలేదు. బోర్లు, బావుల కింద ముందుగా వరిసాగు చేయడంతో అదునులో వరికోతలు ప్రారంభించారు. కూలీల కొరత కారణంగా యంత్రాలను వినియోగిస్తున్నారు.

## ముగ్గురు బిజెపి అభ్యర్థుల ఖరారు

**ప్రభాతవార్త సూర్యాపేట:**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజెపి పార్టీ అదిష్టానం మూడు స్థానాల్లో అభ్యర్థులను ఖరారు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. మునుగోడు నియోజకవర్గం నుండి బిజెపి అభ్యర్థిగా చలమల కృష్ణారెడ్డి, మిర్యాలగూడ నుండి సాదినేని శ్రీనివాస్, నకిరేకల్ నియోజకవర్గం నుండి నకిరేకంటి మొగలయ్య అభ్యర్థిత్వాలను ఖరారు చేశారు. మొదటి నుంచి పార్టీలో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి వారు ఎంతగానో కృషి చేస్తున్నారు. పార్టీల్లో వివిధ పదవులను నిర్వహించారు. కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేశారు. వారి సేవలను గుర్తించిన అదిష్టానం పోటీచేసే అవకాశం కల్పించింది. టిక్కెట్లు ఖరారు కావడంతో నేటి నుంచి అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేయనున్నారు. నామినేషన్ల గడువు కూడా ఈనెల 10న ముగియనుండటంతో నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు.

## నలుగురు సిపిఎం అభ్యర్థుల ఖరారు

**ప్రభాతవార్త సూర్యాపేట:**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మరో నాలుగు స్థానాల్లో పోటీచేసే సిపిఎం అభ్యర్థులను పార్టీ అదిష్టానం ఖరారు చేసింది. హుజూర్‌నగర్ నియోజకవర్గ సిపిఎం అభ్యర్థిగా మల్లు లక్ష్మి, నల్లగొండ అభ్యర్థిగా ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మునుగోడు దోనూరి నర్సి రెడ్డి, కోదాడ అభ్యర్థిగా మట్టిపల్లి సైదులును ఖరారు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏడు స్థానాల్లో సిపిఎం అభ్యర్థులు రంగంలో నిలిచారు. నామినేషన్లు వేసేందుకు సమాయత్తం అవుతున్నారు. రెండో జాబితాలో ప్రకటించిన నలుగురు సిపిఎం అభ్యర్థులు పార్టీల్లో వివిధ హోదాలో పనిచేశారు. సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం ట్రేడ్ యూనియన్లలో పనిచేసిన ప్రజల, రైతుల కార్మికల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. కాంగ్రెస్‌తో సిపిఎం పొత్తు కుదరకపోవడంతో ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసేందుకు సిపిఎం సమాయత్తం అయింది. ఆయా నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇచ్చేందుకు అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేయనున్నారు.

# ప్రభుత్వ విద్యారంగం పరిరక్షణకు కృషి చేయాలి

-టీఎస్ యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్‌రెడ్డి


అనంతగిరి ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కృషి చేయాలని టీఎస్ యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నాయిని నాగేశ్వరరావులు అన్నారు. మంగళవారం అనంతగిరి మండలం గొండ్రియాల, శాంతినగర్, పాలారం, అనంతగిరి త్రిపురవరం అమీనాబాద్, బొజ్జగూడెం, తండా గ్రామాల్లోని పాఠశాలల్లో టీఎస్ యుటిఎఫ్ సంఘ సభ్యత్వాలను సేకరించి మాట్లాడారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే సంఘం టీఎస్ యుటిఎఫ్ అన్నారు. అనారోగ్యం కారణాలతో ఉన్న వారికి ప్రభుత్వం ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా యూనిట్ కాస్ట్ పెంచాలన్నారు. అల్పాహారంపై యూనిట్ కాస్ట్ పెంచడంతోపాటు అల్పాహారం తయారు చేసే కార్మికులకు వేతనాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలశాఖ అధ్యక్షులు మండవ ఉపేందర్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సీనియర్ నాయకులు హమీద్, కిషోర్, శౌరి, సాంబశివరావు, సైదిరెడ్డి పాల్గొన్నారు.

## మండలంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

చింతపల్లి ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలోని రాయనిగూడెంచ నసర్లపల్లి, తీదేడు వివిధ గ్రామంలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తొలుత నసర్లపల్లి సర్పంచ్ సుమతి రెడ్డి ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి గుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. చింతపల్లి మండలం నసర్లపల్లి, తీదేడు గ్రామాలకు చెందిన 100కుటుంబాలు వివిధ పార్టీలనుండి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ఇంకా జరగాలన్న ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి రవీంద్ర కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, కంకణాల వెంకట్ రెడ్డి, రైతుబంధు అధ్యక్షుడు ఉజ్జిని విద్యాసాగర్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుమతి రెడ్డి, గోపిడి కిష్టారెడ్డి, ఉజ్జిని నరేందర్‌రావు, సర్పంచ్లఫోరం అధ్యక్షుడు గున్ రెడ్డి శ్రీనివాస రెడ్డి, మాల్ మార్కెట్, వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి, చింతపల్లి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నరేందర్ రావు, చింతపల్లి బిఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి విజయమూరి రవి, సాగర్ రావు, అండెకర్ వెంకటేష్, జోగయ్య, ఎలివెట్టి గోవింద్, శ్రీకాంత్, వెంకటేశ్, శ్రీశైలంచ బాలగోని శీను, శంకర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నగదు అందజేత

**చిట్యాల రూరల్,నవంబర్ 07, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన కొండ స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మృతుడి కుటుంబానికి సమకూర్చిన రూ. 10వేలు నగదును ట్రస్ట్ సభ్యులు ఆర్థికసాయంగా అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యుడు పోలగోనిస్వామి, ట్రస్ట్ సభ్యులు ఉయ్యాల నరేష్, ఊడుగు పాండు, తాటికొండ సత్తయ్య, మైల నర్సింహ్మా, అంతటి వెంకటేష్, దోటి రాములు, బెలిజ మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలు నాయక్‌కు సిపిఐ మద్దతు

... బాలు నాయక్ గెలుకు సిపిఐ శ్రేణులు కృషి చేయాలి

.... పల్లా వెంకట్‌రెడ్డి

దేవరకొండ,7నవంబర్,ప్రభాతవార్త:




కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేనావత్ బాలు నాయక్‌కు సిపిఐ సంపూర్ణ మద్దతు ఉంటుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు , మాజీ ఎమ్మెల్యేల పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వతరెడ్డి భవన్‌లో జరిగిన ఆ పార్టీ దేవరకొండ నియోజకవర్గ మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశంలో మోడి ,రాష్ట్రంలో కెసిఆర్ కారణంగా ప్రజా స్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. ఎన్డీఏ ,ఇండియా కూటమిని ఓడించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ,సిపిఐల మధ్య పొత్తు ఖరారు అయ్యిందని , కాంగ్రెస్‌ను గెలిపించేందుకు సిపిఐ శ్రేణులు కలిసి కట్టుగా పనిచేయాలని , విజయం సాధించాలన్నారు.బిఆర్ఎస్ చేతిలో దగా పడిన ప్రజానీకాన్ని విముకినత చేయడమే తమ లక్ష్యం అన్నారు.అందుకోసం సిపిఐ ,కాంగ్రెస్ ఐక్యంగా నిలబడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నేతావత్ బాలు నాయక్ మాట్లాడుతూ సిపిఐతో స్నేహబంధం రానున్న రోజుల్లో కూడా కొనసాగుతుందని ,దేవరకొండ కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం సిపిఐ శ్రేణులు మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామవత్ అంజయ నాయక్ , సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి. కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ముచ్చర్ల యాదగిరి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మండల కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే దేవరకొండ ప్రగతి బాట

...గుర్తులను గుర్తుంచుకోవాలంటూ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి ప్రచారం

... జనంతో మమేకం అవుతూ గడపగడపకూ శ్యామల రవీంద్రకుమార్ ప్రచారం

దేవరకొండ,7నవంబర్,ప్రభాతవార్త:



బిఆర్ఎస్ హయాంలోనే దేవరకొండ ప్రగతి బాట అని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామల రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని 14,3వ వార్డులలో ఆమె ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేసి రవీంద్రకుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించి దేవరకొండ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి పేదవాని ఇంటియి చేరిందని తెలిపారు. రాష్ట్ర రాకముందు గ్రామాలు ఎలా ఎన్నాయో, ఇలాంటి బాధలు పడ్డామో అందరికీ తెలుసని , రాష్ట్ర ఏర్పడ్డాక పల్లెలు ప్రగతి బాటన పయనిస్తున్నాయన్నారు.మిషన్ భగీరథతతో గ్రామాలలో నీటి గోస తీర్చిన గులాబి పార్టీని గుండెల్లో పెట్టుకుని కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మరోసారి ఆశీర్వదిస్తే మరింతగా అభివృద్ధిచేయడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేష్ గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, నీల రవికుమార్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, కౌన్సిలర్లు రజియా సుల్తానా,చెన్నయ్య, ముడవత్ జయప్రకాష్ నారాయణ,చిత్రం ప్రదీప్, జయలక్ష్మి, పొట్ట మధు, సత్తార్ బాబా, జమీర్,అతిక్, అజీమ్ అభిషేక్, బొడ్డుపల్లి కృష్ణ, జనీబాబా,సీతారాం, ఆంజనేయులు, గణేష్, ఉపేందర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించుకోవాలి

-సిఐ నవీన్ కుమార్

చింతపల్లి ప్రభాతవార్త:



నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వ హించు కోవడం మన అందరి బాధ్యత అని నాంపెల్లి సర్కిల్ సిఐ నవీన్ కుమార్ అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు కేటాయించబడిన కేంద్ర పోలీస్ సాయుధ బలగాలు, పోలీసులతో సంయుక్తంగా చింతపల్లి మండలం లో ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ బలగాలు సోమవారం సిఐ నవీన్ కుమార్ నేతృత్వంలో చింతపల్లి ఎస్ఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. మండలంలోని వెంకటంపేట, నెల్వలపల్లి, తిరుమలపూర్, నసర్లపల్లి, మల్లారెడ్డిపల్లి, చింతపల్లి, గడియ గౌరారం, వర్కాల, వింజ మూరు, కుర్మేడు, మాల్, పోలేపల్లి గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మండలంలో కేంద్ర భద్రతా బలగాలు కవాతు నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. పోలీసులు భద్రత కల్పిస్తారని తెలిపారు. ఈ అసెంబ్లీ ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు సందేశాన్ని తెలిపేందుకు పోలీసు బలగాలు ప్రదర్శన చేసి అవగాహన కల్పించా లన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజల్లో ఆత్మ విశ్వాసం పెంచడంతో పాటు స్వచ్ఛందంగా ఓటు వేసేలా ప్రయత్నంలో భాగంగానే కవాతు చేయడం జరిగిందని తెలిపారు. నిష్పక్షంగా ఎన్నికలు నిర్వహించుకోవడం మన అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయంలో కోమటిరెడ్డి నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు

**చిట్యాల రూరల్,నవంబర్ 07, ప్రభాతవార్త:** నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టిపిసిసి స్టార్ క్యాంపెయినర్,భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంగళవారం నామినేషన్ వేయనున్న సందర్భంగా ఆయన తన అల్లుడు శిల్పాప్రవీణ్ తో కలిసి చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామ శివారులోని జాతీయ రహదారి ప్రక్కన ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పాదాల చెంత నామినేషన్ పత్రాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ పురోహితుడు వల్లూరి లక్ష్మినరసింహామూర్తి శర్మ పూజలు చేసి స్వామివారి వేద ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి నల్లగొండకు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మినరసింహ, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# కెసిఆర్ భరోసా తెలంగాణ భవితకు భరోసా

**....బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్,బిల్యానాయక్**

చందంపేట,7నవంబర్,(ప్రభాతవార్త):

తెలంగాణ భవితకు భరోసా ముఖ్యమంత్రి కెసిఆర్ అని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రమావత్ రవీంద్రకుమార్ ,రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్‌లు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చందంపేట మండలంలోని రేకులగడ్డ, దాసర్లపల్లి, బద్దోనితండా, చిత్రియాల, పెద్దమునగల గ్రామాలలో గడపగడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. కెసిఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదని అన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి,సబ్బండ వర్గాల సంక్షేమానికి కెసిఆర్ భరోసాఅని మూడోసారి కెసిఆర్ గెలిపించి గులాబి జెండా రెపరెపలాడిద్దాం అని పిలుపునిచ్చారు. కారుగుర్తుకు ఓటు వేసి కెసిఆర్ నాయకత్వాన్ని బలపరిచి అభివృద్ధి సంక్షేమ పాలన కొనసాగిద్దామని అన్నారు. నిత్యం మీ మధ్య ఉంటూ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్న తనను గెలిపించాలని రవీంద్రకుమార్ కోరారు.నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధిపథంలో



నడిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,దేవరకొండ ఎన్నికల ఇన్చార్జ్ గుత్తా అమిత్‌రెడ్డి, రమావత్ జగన్‌లాల్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, వడ్త్యా రమేష్ నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ముత్యాల సర్వయ్య,బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి, కంచర్లను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

**దత్తత పేరుతో ప్రజలను మోసం చేసిన కెసిఆర్**

**బిజెపి నల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్**

నల్లగొండ అర్బన్,నవంబర్ 07, (ప్రభాతవార్త):

కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డివెంకటరెడ్డి, టిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని నల్లగొండ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని రానున్న ఎన్నికల్లో ఖచ్చితంగా నల్లగొండ గడ్డపై బిజెపి గెలవడం ఖాయం అని బిజెపి నల్లగొండ అసెంబ్లీ అభ్యర్థి మాదగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో బాగంగా ఎన్‌జి కళాశాలలో వాకర్స్‌ను కలిసి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డిలు స్థానికులు కాదని నల్లగొండలో దోచుకునేందుకు తప్ప ప్రజలపై ఏమాత్రం ప్రేమ లేదన్నారు. నియోజకవర్గంలో బిజెపికి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారని ఎవరెన్ని కుట్రలు చేసినా వచ్చే ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయమన్నారు. ప్రచారంలో బాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఇంటింటి వెళ్తున్న సందర్భంలో ప్రజలంతా ఆదరిస్తున్నారని ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నూకల నరసింహారెడ్డి, పల్లెబోయిన శ్యాంసుందర్,




బండారు ప్రసాద్, నూకల వెంకట్‌నారాయణరెడ్డి, పోతేపాక సాంబయ్య, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, కౌన్సిలర్లు, రావిరాల వెంకటేశ్వర్లు, బొజ్జనాగరాజు, దాసరిసాయి, దాసరికృష్ణ, చర్లపల్లి గణేష్, ఏరుకొండ హరి, గాలి శ్రీనివాస్,దినేష్‌గౌడ్, వెంకటేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**జడ్పీ చైర్మన్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన 20 కుటుంబాలు**

నార్కట్‌పల్లి, నవంబర్ 7 (ప్రభాతవార్త



కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఎన్నికల ఇంచార్జ్ నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి సమక్షంలో మండలంలోని చిన్న నారాయణపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలు మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి చేరారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వారు బిఆర్ఎస్‌లో చేరామని అన్నారు.పార్టీలో చేరిన వారికి స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య, గ్రంధాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిలతో కలిసి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు.చిరుమర్తి గెలుపుకు కృషి చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో కొత్త సురేశ్, గుండెబోయిన నాగరాజు, ముత్యాల శివ, బొబ్బలి శంకర్, గణేష్, బాలు యాదవ్, గుండెబోయిన పరమేశ్, కొత్త అశోక్, జంగిల్ శంకర్, జానీ, గుండెబోయిన అనిల్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు యానాల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ జంగిలి అనిత మల్లికార్జున్, బొబ్బలి వెంకన్న, గెండెబోయిన మల్లేష్, లింగస్వామి, వంగూరి రమేశ్, బొబ్బలి లింగస్వామి, గెండెబోయిన విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగ్యారంటీలతో అందరికీ మేలు.. ఆదరించి గెలిపించండి

**హస్తం మన నేస్తం - వేముల**

నార్కట్‌పల్లి, నవంబర్ 7 (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరుగ్యారంటీలతో అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలితాలు అందుతాయని, మాయ మాటలు చెప్పే బిఆర్ఎస్ కాదు ఏదైనా చేసి చూపించే కాంగ్రెస్‌తోనే నిజమైన ప్రగతి అని నకిరేకల్ శాసనసభ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.తెలంగాణ సార్వత్రిక ఎన్నికలలో భాగంగా మంగళవారం ఆయన మండలంలోని చిన్నరాయణపురం, కొండపాకోని గూడెం, చౌడంపల్లి, శేరుబావి గూడెం, ఔరవాణి గ్రామాలలో నిర్వహించిన "ప్రజా ఆశీర్వాద" కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్యతో కలిసి ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి హస్తం మన నేస్తమని చెయ్యి గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో జడ్పిటిసిలు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ మహిళా కాంగ్రెస్ మరియు వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త

# బైకు ఢీకొని వ్యక్తి మృతి

కేతేపల్లి,నవంబర్ 07, (ప్రభాతవార్త):



మంగళవారం ఉదయం సుమారు ఐదున్నర గంటల ప్రాంతంలో మారగోని మైసయ్య తండ్రి వీరయ్య వయస్సు 73 సంవత్సరాలు కులము గౌడ,వృత్తి కులవృత్తి నివాసము కేతేపల్లి గ్రామము మండలము అను అతను కేతేపల్లిలోని చర్చివైపు నుండి డిపాల్‌స్కూల్ వైపుకు తన సైకిల్ పైన ఎన్‌హెచ్‌నెంబర్ 65 రోడ్డు దాటుచుండగా అదే సమయంలో సూర్యాపేట వైపు నుండి నకిరేకల్ వైపు వెళ్తున్న బాసాలవెంకన్న నివాసం చిత్తలూరు గ్రామం అను అతను తన బైకును అతివేగంగా అజాగ్రత్తగా నడపుకుంటూ వచ్చి టక్కరి ఇవ్వగా మారగోని మారయ్యకు తలకు మరియు ఇతర చోట్ల రక్తగాయాలై చనిపోయాడు మృతుడి భార్య మారగోని పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు.

# స్నాతకోత్సవానికి ముస్తాబవుతున్న ఎంజియు

నార్కట్‌పల్లి, నవంబర్ 7 (ప్రభాతవార్త



ఉన్నత విద్యలో ప్రతిభకు దక్కే గుర్తింపు గౌరవం, ఉన్నత విద్యలో మహోన్నత వేడుక స్నాతకోత్సవం.అంతటి ముఖ్యమైన మూడవ స్నాతకోత్సవానికి మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ముస్తాబవుతుంది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017లో మొదటి స్నాతకోత్సవానికి అప్పటి గవర్నర్ ఈఎస్ఎల్ నరసింహన్,యుజిసి చైర్మన్ ఆచార్య మామిడాల జగదీష్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారని, రెండవ స్నాతకోత్సవానికి ఐఐఎం బెంగళూరు ఆచార్య రఘురాం హాజరయ్యారని ఆయన అన్నారు.ఈ సారి రాష్ట్ర గవర్నర్ ఎంజియు కులపతి డా॥తమిళిసై సౌందర్ రాజన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎస్ రామచంద్రం ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని , ఈ సంవత్సరం 17 మంది పిహెచ్‌డి పట్టాలను, 40 మంది విద్యార్థులు స్వర్ణ పథకాలనుఅతిథుల చేతుల మీదుగా అందుకోనున్నారని తెలిపారు.ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఇంచార్జ్ రిజిస్ట్రార్‌గా నియమితులైన ప్రొ॥అలువాల రవి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎల్అర్ అధ్వర్యంలో ఇంటింటి సర్వే

మిర్యాలగూడ, నవంబర్ 7 (ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 26వ వార్డులో మంగళవారం బిఎల్అర్ బ్రదర్స్ అధ్వర్యంలో ఓటర్‌జాబితాతో వార్డు ఇంచార్జి గోదాల జానకిరాంరెడ్డి అధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటిని సందర్శించి ఓటర్‌జాబితాలో నమోదైన ఓట్లు అయా ఇంటి వారివేనా ఇతర ప్రాంతాల వారివా అని పరిశీలించడంతో పాటు అ ఇంట్లో అర్హులైన ఓటర్లు నమోదు కాకుండా ఉన్నారా? అనే విషయాలను ఇంటి వాళ్లను అడిగి తెలుసు కున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లందరూ విధిగా తమ ఓటుహక్కును వినియోగించు కోవాలన్నారు.



# సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్లి వివరించాలి

## : జెడ్పి చైర్మన్ నరేందర్‌రెడ్డి

చిట్యాల,నవంబర్ 07, ప్రభాతవార్త:



ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను గడప గడపకు వెళ్ళి వివరించాలని జెడ్పి చైర్మన్ బండారు నరేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకి ప్రతి గడప గడపకు వెళ్లి వివరించాలి అని కౌన్సిలర్ లకు, బూత్ స్థాయి నాయకులకు బిఆర్ఎస్ కార్యకర్తలకు దిశ నిర్దేశించారు. ఎవ్వరు ఎన్ని మభ్యపెట్టిన మన తెలంగాణలో ముచ్చటగా మూడో సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్, నకిరేకల్‌లో చిరుమర్తి లింగయ్య అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరేళ్ళ లింగస్వామి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, గుండెబోయిన సైదులు, కౌన్సిలర్ బెల్లి సత్తయ్య, నాయకులు గోధుమగడ్డ జలంధర్‌రెడ్డి, జిట్టా బొండయ్య, సిలివేరు శేఖర్, పందిరి రమేష్, జమండ్ల శ్రీనివాస్‌రెడ్డి, పాటి మాధవరెడ్డి, ఎండి జమీరుద్దీన్,సుకుర్ రుద్రవరం యాదయ్య, కాందాటి రమేష్‌రెడ్డి, కోనేటి ఎల్లయ్య, మారగోని రమేష్, శిలా సత్య నారాయణ, దాసరి నర్సింహ్మా, పోలపల్లి సత్యనారాయణ,జగిని భిక్షం రెడ్డి, బొర్రారెడ్డి, పాల బిక్షం, కోమటిరెడ్డి రామ్‌రెడ్డి, అరూరి సత్తయ్య, ఆవుల ఆనంద్, చిత్రగంటి ప్రవీణ్, కొల్లోజు శ్రీనివాస్, యండి యాసిన్, ఉన్నారు.

# చిన్నకాపర్తి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్,నవంబర్ 07, ప్రభాతవార్త:



ఈనెల 30వతేదిన జరగనున్న శాసనసభ ఎన్నికల్లో నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి టిపిసిసిస్టార్ క్యాంపె యినర్ భువనగిరి పార్లమెంట్ సభ్యు లు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆపార్టీ మునుగోడు, నకిరేకల్ అభ్యర్థులు, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వేముల వీరేశంలు అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని కోరుతూ చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బోయపల్లి వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి అర్చనతో పాటు ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కంచర్ల వెంకట్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సిఎం కెసిఆర్ మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆవుల రమేష్, వార్డు సభ్యులు మామిడి నగేష్, మాజీ ఉపసర్పంచ్ రుద్రారపు శ్రీను, నాయకులు మెట్టు వెంకటేశం, రుద్రారపు లక్ష్మన్, మెట్టు అశోక్, కొండశేఖర్, వలిగొండ సోమయ్య, వలిగొండ సత్యనారాయణ, ఆవుల సుందర్, చొల్లేటి సతీష్, మహ్మద్ ఉమర్, లచ్చిరెడ్డి, కోనేటి కృష్ణయ్య, బెల్లకొండ రఘు, దేశపాక మధు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

చిట్యాల రూరల్,నవంబర్ 07, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మిషన్ కోఆర్డినేటర్ ఝూన్సీరాణి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. లింగ వివక్ష నిర్మూలన దిశగా చైతన్యం తీసుకు రావాలన్నారు. ఆడపిల్లలను పుట్టనిద్దాం,ఎదగనిద్దాం, చదివిద్దాం మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి పలు అంశాలపై విద్యార్థులకు కిషోర్ బాలికలకు అవగాహన కల్పించారు. ఆడపిల్లలుబాగా చదువుకొని అందుబాటులోని అవకాశాలను సద్వినియోగం చేసుకొని అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అండాలు, పద్మ, సునీత, ధనలక్ష్మి, నాగేంద్రమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి మూకుమ్మడి రాజీనామా

చిట్యాల,నవంబర్ 07, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీకి మూకుమ్మడిగా రాజీనామా చేస్తున్నట్లు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేపూరి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లపు బుద్దుడు,నియోజకవర్గం చెరుకు లింగస్వామి ప్రకటించారు. వీరివెంట చేపూరి రాజు, ఇమ్మడివిజయ్, రావుల వెంకన్న, పాకాల దినేష్,ఆగు సైదులు, చేగురు మహేష్, జిట్టా నాగరాజు, జిట్టాదుర్గయ్య, సుంచు రవి, శివరాత్రి కొండల్,అలివేలు,చేగురు జానీ, కృష్ణ, రాకేష్, శ్రీనివాస్, తులసీదాస్,వెంకటేశ్,రాకేష్, నరసింహ, రమేష్,స్వామి, ముత్యాలు, శ్రీకాంత్‌లు ఉన్నారు.

## సొంతగూటికి చేరిన సర్పంచ్

నార్కట్‌పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న యాదవ్ తమ సొంత గూటికి చేరారు.గత ఎన్నికలలో కాంగ్రెస్ నుండి సర్పంచ్‌గా గెలిచిన తరువాత గ్రామ అభివృద్ధి కోసం టిఆర్ఎస్‌లో చేరారు.తిరిగి ఇప్పుడు మారుతున్న ఎన్నికల సమీకరలలో భాగంగా మంగళవారం జిల్లా నాయకులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఆమెకు వారు పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## వాలంటీర్లకు అవగాహన సదస్సు

**చిట్యాల,నవంబర్ 07, ప్రభాతవార్త:** రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పనిచేసే బూత్ లెవెల్ వాలంటీర్లకు అవగాహన సదస్సును మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ వాలంటీర్లకు, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నల్లగొండ పిడి కలెక్టర్ వై కరుణాకర్, చిట్యాల మున్సిపాలిటీ కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, మెప్ప డిఎంసి శివాజి, ఏడిఎంసి సరిత, మరియు సిబ్బంది ఓటర్లు ఉన్నారు.






## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

చిట్యాల,నవంబర్ 07, ప్రభాతవార్త:



మున్సిపాలిటీలో బిఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. మంగళవారం మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని చిరుమర్తి లింగయ్య గెలుపుకు సహకరించాలని ఓటర్లను కోరారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, గోధుమగడ్డ జలందర్‌రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, పందిరి రమేష్, కందటి రమేష్‌రెడ్డి తదితరులున్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలను అరికట్టాలి

చిట్యాల,నవంబర్ 07, ప్రభాతవార్త:



లింగనిర్ధారణ పరీక్షలు అరికట్టి ఆడపిల్లలు పుట్టనిద్దామని మహిళా సాధారి కత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ ఝూన్సీ రాణి అన్నారు. మున్సిపాలిటీలోని సంతోష్ నగర్ కాలనీలో అంగన్వాడీ కేంద్రంలో బేటి పడావో బేటి బచావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడ పిల్లలను పుట్టనిద్దాం, ఎదగనిద్దాం,చదివిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, అంగన్వాడీ టీచర్ దాడి అరుణ, పిల్లలు, కిషోర్ బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

## బాధ్యతగల పౌరులు అందరికీ ఆదర్శం

నార్కట్‌పల్లి, నవంబర్ 7 ప్రభాతవార్త



మంచి సమాజం కోసం బాధ్యతగల పౌరులు తమతోపాటు ఇతరుల సంక్షేమం కోసం కూడా ఆలోచించాలని నార్కట్‌పల్లి ఎస్సై సైదాబాబు అన్నారు.ఇతరుల సొమ్ము దొరికినపప్పుడు వాటిని పోలీసుల ద్వారా పోగొట్టుకున్న వారికి అందించడం అనేది అందరికీ ఆదర్శవంతమైనదని ఆయన అన్నారు.తన డ్యూటి ముగించుకుని తిరిగి ఇంటికి వెళుతుండగా చెరుకుపల్లి స్వామి తండ్రి యల్లయ్య కు రూ.25వేల విలువ గల ఫోను దొరకగా ఆయన బాధ్యతాయుత పౌరునిగా దానిని వెంటనే స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఏఎస్సై గారికి అందించడంతో ఆ ఫోనును సంబంధిత వ్యక్తికి అప్పగించగా ఆ వ్యక్తి కృతజ్ఞతా భావంతో ధన్యవాదాలు తెలిపారు.మొబైల్ ఫోన్ దొరకగానే పోలీసులకు అందజేసిన స్వామి నిజాయితీకి మెచ్చి పోలీసులు ఆయనను అభినందించారు.

# రాష్ట్రానికి మంత్రిగా ఉండి జిల్లాకు ఐటి హబ్‌ను తేనీ వ్యక్తి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

### ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి



**నల్లగొండ అర్బన్, నవంబర్ 07, ప్రభాతవార్త:** రాష్ట్ర ఐటి శాఖ మంత్రిగా పనిచేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ జిల్లాకు ఒక ఐటి హబ్‌ను కూడా తేలేదని తనసొంత అనుచరులకే కాంట్రాక్ట్ పనులను అప్పజెప్పి కమీషన్ దండుకున్నారని నల్లగొండ ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం మండలంలోని చిన్నసూరారం, పెద్ద సూరారం, చందనపల్లి, కాజీరామారం, రెడ్డికాలనీ, దండంపల్లి, దుప్పలపల్లి, జి.చెన్నారం, తొరగల్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో మహిళలు హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ ప్రజలు తరిమికొడితే భువనగిరికి పారిపోయిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అక్కడా కమీషన్లు దండుకొని అలా వచ్చిన దొంగడబ్బులతో ఇక్కడి నాయకులను పశువులను కొన్న విధంగా కొంటున్నారని విమర్శించారు. నల్లగొండ నియోజకవర్గంలో రూ.1300కోట్లతో అభివృద్ధి పనులు చేయించానని ఇంకా రూ.800కోట్ల అభివృద్ధి పనులు చేయాలని లేకపోతే మిగిలిపోయిన నిధులను వాళ్ళపొట్టలకే పోతాయని అందరూ జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందన్నారు.బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 60సంవత్సరాల కాలంలో అభివృద్ధి గురించి ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా కెసిఆర్ సిఎం అయ్యాక ఊహించని అభివృద్ధి జరిగింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నాగరత్నంరాజు, సీనియర్ నాయకులు కటికం సత్తయ్య, బకరంవెంకన్న, రాజరాంరెడ్డి, మదర్ డైరీ డైరక్టర్ జలేందర్‌రెడ్డి, డా.సుహాన్, చిన్న సూరారాంమండల అధ్యక్షులు దేపవెంకట్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు విమలమ్మ, సర్పంచ్ నర్సింహ్మా, పెద్దసూరారం సర్పంచ్ రమాదేవి, మాజీ ఎంపిపి నారపాక బిక్షం, చందనపల్లి సర్పంచ్ మణెమ్మ, పలు గ్రామాల సర్పంచులు, మండలనాయకులు తదితరులు ఉన్నారు.



# రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోంది : కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



**చౌటుప్పల్, నవంబర్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మొత్తం కాంగ్రెస్ గాలి వీస్తోందని, ప్రజలు ఇక బిఆర్ఎస్ పార్టీ మోసపూరిత వాగ్ధానాలను నమ్మలేరని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్‌లోని రామాయలంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం



పట్టణంలోని 19, 11, 10, 9 వార్డుల్లో వర్షంను లెక్క చేయకుండా ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. అబద్దాల కుటుంబ పాలన అంతం కావడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. మునుగోడు ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, గుండు మల్లయ్యగౌడ్, పబ్బు రాజుగౌడ్, కొయ్యడ సైదులుగౌడ్, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, మొగుదాల రమేష్‌గౌడ్, పాశం రఘుపతి, గోశిక వినయ్‌కుమార్, పల్సం శ్రీను, తిరుపతి రవీందర్, ఎండి.జానీ, ఆవుల ఏసు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు, కోమటిరెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి

### నూటికి నూరు శాతం మేనిఫెస్టో అమలు చేసిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ మాత్రమే

### జరుగుతున్న అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ రావాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు అమిత్‌రెడ్డి

**చందంపేట, 7నవంబర్, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాయని దేవరకొండ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు అమిత్‌రెడ్డిలు అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం చందంపేట మండలంలోని యపాల బాయితండా, రేకులగడ్డ, బుడ్డోని తండా, దాసర్లపల్లి, నల్లచెలమూల, చిత్రియాల, పెద్దముల, కత్రావత్‌తండా, గగిల్లాపురం హాంఖ్యతండా గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలు వీధులోకల, ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలుసుకుని ఓట్లను అభ్యర్థించారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం చేపట్టారు. ఆయా గ్రామాలలో ప్రజలు స్వచ్ఛంధంగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్ రావాలని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే చీకట్లేఅని , వారి పాలనలో పైరవీకారులదే రాజ్యం అవుతుందని తెలిపారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత యువతదే అని అన్నారు. కెసిఆర్



నాయకత్వం తెలంగాణకు శ్రీరామ రక్ష అని అన్నారు. గిరిజన తండాలు, గ్రామీణ ప్రాంతాలపై తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టానని, బిఆర్ఎస్ మేనిఫెస్టోలో పేదలందరి సంక్షేమ పథకాలు పొందు పరచడం జరిగిందని , మళ్లీ రానున్నది కెసిఆర్ ప్రభుత్వంఅని ప్రభుత్వం ఏర్పడినతరువాత కెసిఆర్ అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడానికి తననున ఆదరించి నబంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారుగుర్తుపై మరోసారి ఓటు వేసి గెలిపించాలని రవీంద్రకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యానాయక్, వాడిత్య రమేష్ నాయక్, నేనావత్ కిషన్ నాయక్, బిఆర్ఎస్ మండలాధ్యక్షులు ముత్యాల సర్వయనయ, జడ్పీటిసి కేతావత్ బాలు, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, కేతావత్ శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి అకర్షితులై పార్టీలో చేరిక : నోముల భగత్



**హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 7:** ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి అకర్షితులై బీఅర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని సాగర్ నియోజకవర్గ బీఅర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్ధి నోముల భగత్ అన్నారు. మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తిరుమలగిరి సాగర్ మండలం జాల్‌తండా నుంచి 20 కుటుంబాలు, పెద్దవూర మండలం పులిచర్ల, పొట్టేవ్యాతండా నుంచి 100 కుటుంబాలు కాంగ్రెస్ , వివిధ పార్టీలను వీడి బీఅర్ఎస్‌లో చేరగా వారికి ఎమ్మెల్యే భగత్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల జీవితంలో వెలుగులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఅర్ ఏర్పాటు చేసిన అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే మీలాంటి నాయకత్వానికి మేమందరం అండగా ఉంటామంటూ పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో జటావత్ హరిలాలు, స్వామి, వాలానాయక్, వీరబోయిన వెంకటయ్య, రామాగరవు, అఖిల్, గోపి, పలువురు చేరగా కార్యక్రమంలో జెడ్‌పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పాక్స్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, జటావత్ రవినాయక్, పిడిగం నాగయ్య, దాసరి సైదమ్మనాగయ్య, శంకర్, దేవసాని లక్ష్మయ్య, పుల్లారెడ్డి, లక్ష్మయ్య, బొడ్డుపల్లి చిరంజీవి, వెంకటయ్య,విజయ్, రమేష్, స్వామి, ప్రకాష్, దస్రు, శ్రీకర్, శివాజీ, రవి, బాలాజీ, కొండలు, చంద్ర, శేఖర్, వినోద్, సేవా, తిరుమల్, ప్రకాష్, అశోక్, ఎల్లయ్య, సత్యనారాయణ, నాగయ్య, అంజి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### కాంగ్రెస్ మాజీ సిఎల్పీ నేత జానారెడ్డి

**నాగార్జునసాగర్, నవంబర్ 07, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మాజీ సిఎల్పీన నేత కుందూరు జానారెడ్డి అన్నారు. మంగళవారం పైలాన్‌లోని 10వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ మోహన్‌రావు సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో 300 మంది వివిధపార్టీలకు రాజీనామా చేసి జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోని నాగార్జునసాగర్‌లో ప్రజలకు బిసి కాలనీ, ఉచిత కరెంటు, సాగర్ డ్యాం కూడా నిర్మించాలన్నారు. కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా జెడ్పి వైస్ చైర్మన్ కర్ణాట రంగారెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్స ప్రసాద్, ఓర్సు నరసింహారావు, తిరుమలకొండ శ్రీను, కృష్ణ,సుమన్, ఉంగరాల శ్రీను, రాజు,జంగయ్య,



వేణు, శంకర్,రంగారెడ్డి,రామాంజనేయులు, తిరుపతి వెంకటేశ్వర్లు, శంకర్‌నాయక్, వెంకటస్వామి, రమణక్క తదితరులు పాల్గొన్నారు.

# పౌరుని చేతిలో బ్రహ్మాస్త్రం సివిజిల్ యాప్

## ఎన్నికల కోడ్ ఉల్లంఘనల ద్వారా 100 నిమిషాల్లో పరిష్కారం: జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** సివిజిల్ యాప్‌లో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చిన ఫిర్యాదులను 100 నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘించినచో ప్రజలు సివిజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయవచ్చని, ఫిర్యాదులను వంద నిమిషాల్లో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. సివిజిల్‌లో అప్లోడ్ చేయడంతో నిర్ణీత కాల వ్యవధిలో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం ఆప్రాంతానికి చేరుకుని విచారణ జరిపి 100 నిమిషాల్లో చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు సివిజిల్ యాప్ ద్వారా 306 ఫిర్యాదులు రాగా 100 నిమిషాల వ్యవధిలో పరిష్కరించడం జరిగిందని తెలిపారు.



# ప్రచారంలో పైళ్ల సతీమణి వనితకు దళిత బంధు సెగ






**వలిగొండ ప్రభాతవార్త :** వలిగొండ మండలంలోని పులిగిల్ల గ్రామంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి వనిత ప్రచారం నిర్వహిస్తుండగా దళితవాడలో దళిత బంధు ఎవరికి ఇచ్చారు, వారినె ఓట్లు అడగండి, ఎన్నికలు రాగానే ప్రజల వద్దకు వస్తారు, ఎన్నికలు అయిపోగానే కనుమరుగవుతారు, గ్రామంలో ఏమి అభివృద్ధి చేశారో చూపించి ఓట్లు అడగండి అని ప్రశ్నించారు. మీకు ఓట్లు అడిగే హక్కు లేదు అని నిలదీశారు. అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని గత 2018 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచకుండా మళ్ళీ మోసం చేయడానికి ప్రయత్నించవద్దని అడ్డుకోవడం జరిగింది. పోలీసుల చొరవ తీసుకొని నచ్చజెప్పడంతో ప్రచారాన్ని ఆమె కొనసాగించారు.

# జర్నలిస్టులకు సైతం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం : ఎన్నికల కమిషన్

**భువనగిరి ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు-2023ను పురస్కరించుకుని ఎన్నికల కమిషన్ ద్వారా మీడియా ఆథారిటీ పాసులు పొందనున్న మీడియా వారికి ఈసారి ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఎలక్షన్ కమిషన్ వెసులుబాట కల్పించింది. పోస్టల్ బ్యాలెట్ పొందుటకు నంవబర్ 8వ తేదీలోపు సంబందిత రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో పారం-12(డీ)లను సమర్పించాలని చెప్పారు. ఫారం-12(డి) ద్వారా దరఖాస్తు చేసుకున్న ఎన్నికల పోలింగ్ అధారిటీ పాసులు పొందనున్న మీడియా పర్సన్‌లకు పోస్టల్ బ్యాలెట్ జారీచేయనున్నారు. ఫారం-12(డీ) ధరఖాస్తులు నోడల్ అధికారి, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల నుండి, బీపీఆర్‌ఓ కార్యాలయం నుండి పొందవచ్చని తెలిపారు. హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగిన మీడియా ప్రతినిధులు జిహెచ్‌ఎంసిలోని సిపిఆర్‌ఓ కార్యాలయం లేదా హైదరాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సంప్రదించాలి. అలాగే రాష్ట్ర స్థాయిలో పోలింగ్ ఆధారిటి లెటర్స్ పొందనున్న మీడియా ప్రతినిధులు సెక్రటేరియట్‌లోని పబ్లిసిటీ సెల్‌ను సంప్రదించాలి. అలాగే ఎన్నికల సంఘం పోర్టల్ నుండి కూడా ఫారం-22(డి)ను డౌనలోడ్ చేసుకోవచ్చని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత ఆర్‌ఓ కార్యాలయానికి వెళ్లి నిర్ధేశిత తేదీ, సమయంలోపు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుంది. ఈ మేరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా పోస్టల్ ఓటింగ్ సెంటర్ (పీవీసీ) అందుబాటులో ఉంటుందని తెలిపారు. పూర్తి చేసిన ఫారం-12(డి)తో పాటు అక్రెడిటేషన్ కార్డు, ఫోటో ఓటరు గుర్తింపు కార్డు, ఓటరు జాబితాలో సీరియల్ నెంబర్‌తో కూడిన పేజీ ధృవ పత్రాలు జత పరిచి అందజేయాలని సూచించారు. కావున పోస్టల్ బ్యాలెట్ వినియోగించదల్చిన మీడియా ప్రతినిధులు ఆయా జిల్లాలో డీపీఆర్‌ఓ కార్యాలయాల్లో సంప్రదించాలి అని ఎన్నికల కమిషన్ సూచించింది.




# ఎంపి కోమటిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు



**కట్టంగూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :** మండలంలోని పామన్‌గుండ్లకు చెందిన మాజీ సర్పంచి మండడి సునీతా సత్తిరెడ్డిలతోపాటు మరో 50మంది బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మంగళవారం టిపిసిసి స్టార్ క్యాంపెయినర్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నకిరేకల్ కా ంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే వేముల వీరేషంల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాద లింగస్వామి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండారు ఆనంద్, నాయకులు కనుకుల వెంకట్‌రెడ్డి, కనుకుల ధర్మారెడ్డి, బండారు కృష్ణ, భీమన బోయిన వీరయ్య, కారంపొడి రామలింగయ్య బండారు ఎల్లయ్య, చెరుకు శంకర్, గుజ్జుల శంకర్‌రెడ్డి, దంతం వెంకట్‌రెడ్డి, పల్లె యాదయ్య, బండారు యాదయ్య, బండారు చంద్రు, చెరుకు లింగస్వామి, బండారు మారయ్య, బండారు శేఖర్,దంతం ప్రవీణ్, కొరివి చంద్రు, చెరుకు లింగస్వామి,మాద రవి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి : డిఎస్పీ వెంకటగిరి



**త్రిపురారం,7నవంబర్,ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య స్ఫూర్తితో శాంతియుతంగా పారదర్శకంగా స్వేఛ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలని మిర్యాలగూడ డివిజనల్ పోలీస్ అధికారి బి.వెంకటరగిరి అన్నారు. మండలంలోని మాటూరులో మంగళవారం స్థానిక ఎస్ఐ కైకూరి వీరశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో ఇతరులను కించపరిచేవిదంగా రెచ్చగొట్టే కుల మత రాజకీయ పోస్టింగులు పెట్టవద్దని, గ్రామాలలో ఎవరికైనా బలవంతంగా ఎటు వేయాలని బెదిరించినా డబ్బు మద్యంలాంటివి ఇచ్చినా స్థానిక పోలీస్‌లకు తెలియజేయాలన్నారు. 18ఏళ్ల నిండిన వయోజనులందరూ తమ ఓటు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించాలన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను విధిగా పాటించడంతోపాటు సంయమనం పాటించి,ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు, పోలీసులకు సహకరించాలని అన్నారు. రాజకీయ పార్టీలు కేవలం తమ అభివృద్ధి హామీలను మాత్రమే ప్రజలకు చెప్పాలని వ్యక్తిగత విమర్శలకు పాల్పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా సిఐ గాంధీనాయక్, మాజి వైస్ ఎంపిపి సైదానాయక్, మాజి సర్పంచ్ నర్సింహాగౌడ్, బాలు నాయక్, వెంకట్రాం నాయక్, మంగతా నాయక్,పాండు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

**మొబైల్ రికవరీ:**

మండలంలోని నీలాయిగూడెం గ్రామానికి చెందిన బుర్రి సైదయ్య ఇటీవల తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్న ఫిర్యాదును పరిశీలించి సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో రికవరీ చేసి బాధితుడికి అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి లక్షరూపాయల జరిమానా

**- జిల్లా ఎస్‌పి అపూర్వరావు**



**మిర్యాలగూడ క్రైం, నవంబర్ 7 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర శాసన సభ ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా పోలీస్‌శాఖ నిరంతరం కృషి చేస్తూ శాంతి భద్రతల విఘాతం కలిగించే వారి పట్ల ఎప్పడికప్పుడు నిఘా పెడుతూ జిల్లాలో పాత నేరస్తులు, రౌడీషీటర్లు, గత ఎన్నికల్లో శాంతి భద్రతల విఘాతం కల్గించి పలు కేసుల్లో ఉన్న వారిని ఇప్పటికే బైండోవర్ చేసినట్లు జిల్లా ఎస్‌పి అపూర్వరావు తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పరిధిలో గల గాంధీనగర్‌కు చెందిన రౌడీషీటర్ ఇంజమూరి కొండల్ అనే వ్యక్తిని ఎన్నికల నిబంధనల ప్రకారం బైండోవర్ చేసిన మరుసటి రోజే నిబంధనలను అతిక్రమించి అదే కాలనీకి చెందిన సాయి అనే వ్యక్తిపై దాడి చేయగా బాధితుడి ఫిర్యాదు మేరకు నిందితుడు కొండల్‌పై మిర్యాలగూడ ఒన్‌టౌన్ సిఐ రాఘవేందర్ కేసు నమోదు చేశారు. బైండోవర్ నిబంధనలను అతిక్రమించినందుకు గారు రెండవ సారి మిర్యాలగూడ తహాశీల్దార్ హరిబాబు ఎదుట కొండల్‌ను హాజరు పరుచగా నిందితునికి ఒక లక్షరూపాయల జరిమానా విధించినట్లు ఎస్‌పి తెలిపారు..

**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు :జిల్లా ఎస్‌పి**

ఎన్నికలు సజావుగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు ఓటు హక్క వినియోగించుకునేందుకు జిల్లా పోలీస్ పకడ్భందీగా చర్యలు తీసుకుంటున్నామని,ఎవరైనా ఎన్నికల నిబంధనలు అతిక్రమించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి అపూర్వరావు హెచ్చరించారు. బైండోవర్ నిబంధనలు అతిక్రమిస్తే లక్షరూపాయల నుండి మూడు లక్షల రూపాయల వరకు జరిమానా, ఏడాది పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. ఎవరైనా రౌడీ కార్యకలపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే డ్రయల్ 100 గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్‌పి కోరారు.

# భారీ విజయం దిశగా భాస్కర్‌రావు విస్తృత ప్రచారం

-ప్రచారంలో విశేషస్పందన..మంగళహారతులతో స్వాగతం

మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ బారాస అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అభ్యర్థిత్వం ముందుగా ఖరారు కావడంతో భారీ ఓట్ల మెజార్టీ లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలో నిర్వహించిన ప్రగతియాత్ర హౌజింగ్ బోర్డుకాలనీ, విద్యానగర్, ఈదులగూడెం, రాంనగర్ బంధం, ఇందిరమ్మకాలనీ, అగ్రీగోల్డ్ కాలనీ, సుభాష్‌నగర్, వివేకానందనగర్ తదితర ప్రాంతాల్లో ప్రగతియాత్రల్లో భాగంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా వార్డులోని మహిళలు,యువకులు కోటాలు, నృత్యాలతో ఘనస్వాగతం పలికారు. అంతకు ముందు స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ పట్టణంలోని పలువార్డుల్లో నిర్వహించే కార్నర్ సమావేశాల్లో పార్టీ కౌన్సిలర్లతో పాటు వార్డు



ఇంచార్జిలు, పార్టీ అనుబంధసంఘాల బాధ్యులు, కార్యకర్తలు, నాయకులు సమాఖ్యంగా పాల్గొని ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ ఫలాలతో పాటు ప్రస్తుతం ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి తీసుకెళ్లాన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధే ప్రధాన ఏజెండాగా పనిచేస్తుందని, అభివృద్ధి కొనసాగాలంటే నిత్యం ప్రజల్లో ఉండే తనను భారీ మెజార్టీతో గెలిపించా లన్నారు.ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ పట్టణంలో సుమారు 857 కోట్ల విలువ గల అభివృద్ధి పనులతో పాటు సుమారు 512 కోట్ల విలువ గల వివిధ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. పట్టణం లోని ప్రతి ఇంట్లో కెసిఆర్ అమలు చేసిన పథకాల లబ్ధిదారులు ఉన్నారని, వారే ఎన్నికల్లో ప్రచారకర్తలుగా పనిచేసి కారు గుర్తుకు ఓటేసి మూడోసారి తన తండ్రిని గెలిపించేలా చూడా లన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, 6వ వార్డు కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఎంపిసి మాజీ వైస్‌చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నాగార్జునాచారి, మాజీ కౌన్సిలర్లు పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, దైద సోముసుందర్, రంగారెడ్డి, సత్యనారాయణ, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, వింజం శ్రీధర్, నందకిశోర్‌యాదవ్, షోయబ్, రామకృష్ణ, సక్కుబాయి, ఘంటా శ్రావణ్‌రెడ్డి, మన్నెం లింగారెడ్డి, పూనాటి లక్ష్మీనారాయణ, మెరుగు సంజయ్, కిరణ్, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ బిజెపి అభ్యర్థిగా సాధినేని శ్రీనివాస్‌రావు

మిర్యాలగూడ,నవంబర్ 7 ప్రభాతవార్త

**మిర్యాలగూడ బిజెపి అభ్యర్థిగా సాధినేని శ్రీనివాస్‌రావును నాలుగో జాబితాలో ఆ పార్టీ అధిష్టానం మంగళవారం ప్రకటించింది.**

రాజకీయ నేపథ్యం: 8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సిపిఎం అనుబంధ విద్యార్థిసంఘం(ఎస్ఎఫ్ఐ) ఉద్యమంలో చురుకైనా పాత్ర పోషించారు. 1991లో డిగ్రీ చదువుతున్న సమయంలో టిడిపి అనుబంధ తెలుగునాడు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా ఐదేళ్ల పాటు పని చేశారు. అనంతరం శ్రీనివాస్‌రావు తెలుగు యువత రాష్ట్ర అధికారప్రతినిధిగా కొనసాగాడు. 2014 నుండి 2019 వరకు టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. అదే విధంగా రాష్ట్ర కార్యనిర్వాహణకార్యదర్శిగా కొనసాగుతూ మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిగా పనిచేశారు. టిడిపి పార్టీలో కొనసాగుతున్న సమయంలోనే మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేసి ఓడిపోయాడు. అతర్వాత 2019లో టిడిపికి రాజీనామా చేసి బిజెపి పార్టీలో చేరారు. ప్రస్తుతం రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. 1997లో సాధినేని విద్యా ఎడ్యుకేషన్ సొసైటీని ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు.



**సాధినేని శ్రీనివాస్‌రావుకు ఘన సన్మానం:**

మర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థిగా సాధినేని శ్రీనివాస్‌రావు పేరు ఖరారు చేయడంతో మంగళవారం స్థానిక బిజెపి కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చల్లమల్ల సీతారాంరెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, కన్మంతురెడ్డి అశోక్‌రెడ్డి, చిలుకూరి శ్యామ్, కొండేటి సరిత, జానకిరాంరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ బంతిపూల గజమాలతో ఎమ్మెల్యేకు సత్కారం

మిర్యాలగూడ, నవంబర్ 7 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు బిఆర్ఎస్ పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు పుష్పాల సక్కుబాయి ఆధ్వర్యంలో బంతిపూలతో తయారు చేయించిన గజమాల వేసి ఘనంగా సత్కరించారు. మంగళవారం పట్టణంలోని ఈదులగూడెంలో జరిగిన ప్రగతియాత్రలో దారి పొడవునా పూల వర్షం కురిపించారు. పలువురు మహిళలు మంగళహారతులతో ఆశీర్వదించారు. బంతిపూలతో తయారు చేయించిన గజమాలను క్రేన్ సహాయం తో ఎమ్మెల్యే భాస్కర్‌రావుకు వేసి తమకున్న అభిమానం చాటు కున్నారు. శాలువాలతో సత్కరించి, అభినందించారు. అనంతరం బంతిపూల గజమాలను ప్రచారవాహనంపై వేసి, వీధులన్నీ కలియతిగరడంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, ఎఎంసి డైరెక్టర్ మన్నెం విజయలక్ష్మి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్నభీమోజు నాగార్జునాచారి, వార్డు ఇంచార్జి మన్నెం శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజు మృతికి కాంగ్రెస్ నాయకుల నివాళి

చిట్యాల రూరల్,నవంబర్ 07, ప్రభాతవార్త:

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన ఓర్సు రాజు గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కాటం వెంకటేశం, డిసిసి మాజీ కార్యదర్శి కందిమల్ల శిశుపాల్‌రెడ్డిలు, పార్టీ శ్రేణులతో కలిసి ఆ గ్రామంలోని రాజు నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి, నాయకులు తెల్సూరి సైదులు, పొట్లపల్లి రవి,నూతి వెంకటేశం, సాగర్ల నాగరాజు, కురు యాదయ్య, గుండెబూరి శేఖర్, మహేందర్, గుండెపురి లింగస్వామి, చింతపందు సైదులు తదితర నాయకులు పాల్గొన్నారు.






## గిరిజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సమ్మేళాన్ని విజయవంతం చేయాలి

త్రిపురారం, నవంబర్ 7 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం 'మా తండాల్లో మా రాజ్యం'- మావోనాటే మావో రాజ్ దీర్ఘకాలిక ఉద్యమ నినాదంతో రాజ్యాంగ ఫలాలు అందించినందుకు గాను ఈనెల 11న హైద్రాబాద్‌లో నిర్వహించే పార్టీ స్థానిక సంస్థల గిరిజన ప్రజాప్రతినిధుల సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్‌నాయక్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గిరిజనులందరు బిఆర్ఎస్ ప్రభుత్వానికి అండగా నిలిచేందుకు చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం చేసేందుకు ఎస్‌టిసెల్ కన్వీనర్ రూప్‌సింగ్‌నాయక్‌కు బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. అదే విధంగా సమ్మేళన విజయవంతానికి జిల్లాల వారీగా సమన్వయకర్తలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన రాష్ట్ర నాయకులు బాబూరావునాయక్, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాంనాయక్, ఎఐబిఎస్ఎస్ నియోజకవర్గ నాయకులు కేతావత్ బిక్షానాయక్, సర్పంచులు ధనావత్ సుశీల్‌నాయక్, మంగ్తానాయక్, నాయకులు మంగ్లానాయక్, జయరాంనాయక్, లక్కా, చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగుల అభ్యర్థి భగత్ విజయమే లక్ష్యంగా పని చేయాలి

.....రాంచందర్ నాయక్

త్రిపురారం,7నవంబర్,ప్రభాతవార్త:



సబండవర్గాల సంక్షేమం కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని భారాస ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధినద సంక్షేమ పథకాలను వివరిస్తూ , లబ్ధిదారులే ప్రచారకర్తలుగా పనిచేసి బడుగు, బలహీన వర్గాల అభ్యర్థి నోముల భగత్‌కుమార్ విజయాన్నే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేయాలని నాగార్జున సాగర్ ఎన్నికల ఇన్చార్జ్,ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భారాస ఎన్నికల ప్రణాళికను వివరిస్తూ ఎంపిపి వైస్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటి ప్రచారంతోపాటు వాణిజ్య,వ్యాపార సముదాయాలలో భారాస అమలు చేసిన పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే నాయకుడు భగత్ అని, అభివృద్ధి కొనసాగించాలంటే బిఆర్ఎస్‌నే గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా సమితి సభ్యులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, కామర్ల జానయ్య, మజ్జిగపు వెంకట్‌రెడ్డి, సైదులు,భైరం కృష్ణ, శ్యాంసుందర్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి మేలు చేసేలా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

### మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

<u>*మోతె, నవంబర్ 7, ప్రభాతవార్త:*</u>

ప్రతి పేద కుటుంబానికి మేలు చేసేలా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు మేనిఫెస్టోలో పెట్టిందని, పేదల పార్టీ అయిన కాంగ్రెస్ రాబోయే ఎన్నికల్లో ఆధరించాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని మామిళ్లగూడెం, కొత్తగూడెం, తుమ్మలపల్లి, హుస్సేనాబాద్, కూడలి, రాంపురం, రావికుంట తండా, గ్రామాల నుండి వివిధ పార్టీల నుంచి ఉత్తమ్ పద్మావతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్ష మేరకు సోనియా తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకుందని, పూర్తిగా అవినీతి మయం చేశారన్నారు. కాంగ్రెస్ హాయంలోనే పేదలకు న్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే సంక్షేమ పథకాలను గడపగడపకు చేరేలా ప్రతిఒక్కరూ విస్తృత ప్రచారం చేయాలని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. వివిధ పార్టీల నుండి వచ్చిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మోతె మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



కీసర సంతోష్‌రెడ్డి, ఎంపీపీ ముప్పాని ఆశ శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ పందిళ్లపల్లి పుల్లారావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ గురువారెడ్డి, జిల్లా మహిళా జిల్లా నాయకురాలు నంద్యాల అరుణమ్మ, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, మండల సీనియర్ నాయకులు సామ వెంకట్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు గుండాల నవీన్, సర్పంచ్‌లు మామిడి అనిత వెంకటేశ్వర్లు, యల్లయ్య, ఆంద్రరెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు అర్వపల్లి గణేష్, మండల యూత్ నాయకులు తండు సంజీవ, గ్రామశాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి

<u>*మోతె, నవంబర్ 7, ప్రభాతవార్త:*</u>

మాదిగల విశ్వరూప మహాసభలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జి తూరు గంటి అంజయ్య మాదిగ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మధు ఇంటర్‌నెట్ వద్ద ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో యంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు బొర్రా మధు సుదన్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ నవంబర్ పదకొండున హైదరాబాద్ నగరంలో జరిగే పరేడ్ మైదానంలో జరిగే యస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఏర్పాటు చేసిన మాదిగల విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని కోరారు. ఇంటికి ఒకరు చొప్పున కదిలి ఇరవై తొమ్మిది సంవత్సరాల ఆకాంక్షను నెరవేర్చుకోవాలని పిలుపునిచ్చారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బది ఆరు సంవత్సరాలు దాటిన నేటికి యస్సీల బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మాదిగలు ఐక్యంగా ఉండాలని కోరారు.



అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా బొర్రా మధుసుదన్, ప్రధాన కార్యదర్శిగా కోరిపల్లి విక్రమ్, ఉపాధ్యక్షులుగా గురిజాల వెంకన్న, సహాయ కార్యదర్శిగా ఏర్పుల సాయి కృష్ణ,లు ఎంపిక కాగా జిల్లా కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా జిల్లా పల్లి లెనిన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంఓల యంఆర్‌పీఎస్ మండల అద్యక్షులు బొర్రా మధుసుదన్, జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి లెనిన్ మండల ప్రధాన కార్యదర్శి కొరిపల్లి విక్రమ్, సహాయ కార్యదర్శి ఏర్పుల సాయికృష్ణ, ఉపాధ్యక్షులు గురిజాల వెంకన్న, డి. గోవర్ధన్, జి. మహేష్, నరేందర్, వెంకటేస్, నాగయ్య, రాజు, గోపి, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్‌కుమార్‌ని గెలిపించుకుందాం

<u>*నూతనకల్, నవంబర్ 7, ప్రభాతవార్త:*</u>

నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించుకుందామని వైస్ ఎంపీపీ జక్కి పరమేష్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. పోరాడి సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆసరా పించన్ రెండు వందల నుండి 3000 వరకు పెంచిన ఘనత దేశంలో సీఎం కేసీఆర్ దక్కిందని అన్నారు. రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ వంటి అనేక పథకాలను అమలు చేసి బంగారు తెలంగాణ మారుస్తున్నారని అన్నారు. గ్యారెంటీ పథకాలతో గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ నమ్మొద్దని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి గెలిపించి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందని గుర్తు చేశారు. శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుఆమర్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశారని గ్రామంలో సీసీ రోడ్లు నిర్మాణంతో పాటు మురికి కాలువల వంటి మౌలిక సదుపాయాల కల్పించారని వారన్నారు. నియోజకవర్గంలో సాగునీటి కొరతతో ఎటహారిగా మారినా ప్రాంతాన్ని గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసిన ఘనత కిషోర్‌కే దక్కిందని ఈసారి కూడా కారు గుర్తుకు ఓటు వేసి గాదరి కిషోర్‌ని గెలిపంచాలని మండల ప్రజలను కోరారు.



# సకలం సమకూర్చే ఎమ్మెల్యే గాధరికిషోర్‌కుమార్

<u>*మోత్కూరు, ప్రభాతవార్త :*</u>

తుంగతుర్తి నియోజకవర్గంలో పేద ప్రజల కష్టసుఖాలు తెలిసి ప్రజలకు న్యాయం చేసే వ్యక్తి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.గాధరి కిషోర్‌కుమార్ మాత్రమేనని రైతు బంధు జిల్లా సభ్యురాలు దబ్బేటి శైలజ అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని 1వ వార్డు బూత్‌లు ఇంటింటికి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు బంధు సమితి జిల్లా సభ్యురాలు డీ.శైలజ మాట్లాడుతూ .. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన డా.గాధరి కిషోర్‌కుమార్ ప్రజల సంక్షేమం కొరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, నియోజకవర్గంలో రెండు మున్సిపాలిటీలైన మోత్కూరు, తిరుమలగిరి వాటి నిర్మాణం చేసి అభివృద్ధికి దోహదం చేశారని అన్నారు. అంతేకాకుండా అతిపెద్ద మండలంగా ఉన్న మోత్కూరు మండలాన్ని అడ్డగూడూరు, మోత్కూరు మండలాలుగా తీర్చిదిద్ది ప్రజలకు సౌకర్యాన్ని కల్పించాలని, అంతేకాకుండా బున్యాదిగాని కాలువ ద్వారా మోత్కూరు, అడ్డగూడూరు మండల ప్రజలకు సాగునీరు అందించడం కోసం కాలువ నిర్మాణం చేశారని ఆమె అన్నారు. బిక్కేరు వాగుపై చెక్‌డ్యాంలు నిర్మించి రైతులకు వాగు పొంగి ఉన్న సాగు రైతులకు నిత్యం బోర్లు పారే విధంగా సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కు ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్రి అనిల్‌కుమార్, మాజీ సర్పంచ్ బయ్యాని పిచ్చయ్య, మాజీ నీటి సంఘం చైర్మన్ నల్ల ప్రభాకర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు బయ్యాని రాజు, టీఆర్ఎస్ జిల్లా నాయకులు కందుల విక్రాంత్, మర్రి ఆనందం, మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు కట్ట ఇంద్రజ్యోతి, పసునూరి జ్యోతి, రాకేష్, మహిళా తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

## అమ్మ గెలుపు కోసం కూతుర్లు ప్రచారం

<u>*ఆలేరు, నవంబర్ 7, ప్రభాతవార్త:*</u>



ఆలేరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి గెలుపు కోసం ఆలేరు మండల కేంద్రం కొలనుపాక గ్రామంలో కూతురులు అంజనీ, హర్షిత అమ్మను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ మంగళవారం రోజున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక గ్రామసర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి, గ్రామశాఖ అద్యక్షులు జంగాస్వామి, ఉపసర్పంచ్ అనిత, మాజీ ఎంపీటీసీ మామిడాల అంజయ్య, నర్సింహులు, బాను, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాతకే పట్టం కట్టండి

<u>*ఆలేరు, నవంబర్ 7, ప్రభాతవార్త:*</u>



ఆలేరు నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నా ఆలేరు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అభివృద్ధి ప్రదాతకే పట్టం కట్టాలని యాదాద్రి జిల్లా ఆర్‌టీఏ మెంబర్ పంతం కృష్ణ అన్నారు. మంగళవారం రోజున ఆలేరు మున్సిపల్ పరిధిలో 11వ వార్డులో ముందుగా గణపతినికి సునీత గెలుపు కోసం ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ జూకంటి శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్, జూకంటి పెద్ద ఉప్పలయ్య, ఉప్పలయ్య, పట్టణ మహిళా అధ్యక్షులు సీసా మహేశ్వరి, బంద్రు రాము, చందు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఇంటింటి ప్రచారంలో పలువురి చేరికలు

<u>*పెన్‌పహాడ్, నవంబర్ 7, ప్రభాతవార్త:*</u>



సూర్యాపేట నియోజకవర్గం బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావును గెలిపించాలని మండలంలోని లింగాల గ్రామంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మదు ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన పలువురు బిజేపీ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ సూర్యాపేటను అభివృద్ధి పథములో నడిపించాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటేసి సంకినేని వెంకటేశ్వరరావును బారీ మెజార్టితో గెలిపంచాలని ఓటర్లను అభ్యర్థించారు. పార్టీలో చేరిన వారిలో మామిడి కృష్ణయ్య, సురభి లక్ష్మయ్య, గుండు నర్సయ్య, కొన్నె నాగయ్య, బొల్లం మల్లయ్య, సైదులు, రణపంగ నాగేష్, వెంకన్న, తో పాటు మరికొందరు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మామిడి సంధ్య, వెంకన్న, మామిడి సోమయ్య, మామిడి సందీప్, సలిగంటి రాజేస్, లోడంగి బాలరాజు, లోడంగి మణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవకుడు ఎమ్మెల్యే గాధరి కిషోర్‌ను మరోసారి ఆశీర్వదించండి

మోత్కూరు, ప్రభాతవార్త :

నిత్యం ప్రజల మధ్య ఉండే ప్రజా సేవ చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్‌ను ప్రజలు ఆశీర్వదించి మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని 1వ వార్డు కౌన్సిలర్ పురుగుల వెంకన్న, రెండవ బూత్ కన్వీనర్ పురుగుల మల్లయ్య యాదవ్ ఫస్ట్ బూత్ కన్వీనర్ మర్రి అనిల్‌కుమార్‌లు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ మోత్కూరు మున్సిపాలిటీలోని రెండవ వార్డులో అంబేద్కర్ నగర్‌లో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అభివృద్ధిని ఇంటింటికి ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రైతుబంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, ఆసరా ఫించన్లు, దళిత బంధు, బీసీ బంధు, కళ్యాణలక్ష్మి, గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ స్థానికంగా ఉంటూ ప్రజలకు అన్ని రకాల కష్టసుఖాలలో పాలుపంచుకుంటున్నారని, మున్సిపాలిటీలను అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ని ప్రజలు



మరోమారు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొదటి వార్డు అధ్యక్షుడు అన్నందాసు సాగర్, రెండవ బూత్ సోషల్ మీడియా కన్వీనర్ ఇక్కిరి నాగరాజు, వార్డు ఇంచార్జ్‌లు, మసురం వెంకన్న, జంగ వెంకటనరసయ్య, గుంటి దేవా, కలవల శోభన్, బైరు యాకస్వామి, అన్నపురెడ్డి నరేష్, బుర్ర శ్యాంప్రసాద్, అన్నపురెడ్డి శంకర్, జిల్లా రవి, బోయపల్లి యాదగిరి, కళ్ళెం నరసింహ, అన్నారం శ్రీనివాస్,పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల సంక్షేమమే కెసిఆర్ ధ్యేయం

తుర్కపల్లి ప్రభాతవార్త:

సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ ధ్యేయం అని తుర్కపల్లి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు తేజస్వీ నిఖిల్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలంలోని తుర్కపల్లి, వెంకటాపూర్, దత్తాయిపల్లి, వేల్పల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాలలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టు నిఖిల్ మాట్లాడుతూ..గత పాలకుల నిర్లక్ష్యం తెలంగాణ ప్రాంతం చీకటిమయంగా మారిందని స్వరాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు రాకతో వెలుగులు నిండాయని అన్నారు. తాము గెలిస్తే అది చేస్తాం, ఇది చేస్తామని చెప్తున్నారని, 60ఏండ్లలో చేయనోళ్ల ఇప్పుడేం వెలగబెడుతారని ఎద్దేవా చేశారు. ప్రతి ఇంట్లో ఏదో విధంగా సంక్షేమ పథకాలు పొందామని కెసిఆర్ కారు గుర్తుకే ఓటు వేస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని అన్నారు. మూడోసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతున్నారని, గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆలేరు నియోజకవర్గంలో మూడోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ గెలవబోతున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల అధ్యక్షుడు నరేందర్



రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ భీకు నాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్, మండల ఉపాధ్యక్షులు పసగల్ల రాజనర్సయ్య, వాసాలమర్రి సర్పంచ్ పోగుల ఆంజనేయులు, వెంకటాపూర్ గ్రామశాఖ అధ్యక్షుడు వెంకటనర్సింహ రెడ్డి, రుస్తాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రసాద్, మాతఊ ఎంపీటీసీ తలారి శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మహాదేవుని భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బాబు, తుర్కపల్లి టౌన్ యూత్ అధ్యక్షుడు పుల్లేల లక్ష్మణ్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోట విజయ్, నాయకుడు వెన్నకుచి సందీప్ శర్మ, రవి, భాస్కర్, నవీన్, తలారి సాయి, కోట కనకరాజు, గంగరబోయిన శివ తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు

తుర్కపల్లి ప్రభాతవార్త:

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మంగళవారం తుర్కపల్లి మండలంలోని పెద్ద తండా, సూక్య తండా, చొక్ల తండా, పిర్యాతండా, కొక్య తండా, పరె బాయ్ తండా, బాబాల నాయక్ తండా, రాములు నాయక్ తండాలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను గడప గడపకు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ 6గ్యారెంటీ స్కీమ్ పథకాన్ని గడప గడపకు వెళ్లి ఈ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉప అధ్యక్షులు ధనవత్ భాస్కర్ నాయక్, రుస్తాపూర్ ఎంపీటీసీ మోహన్‌బాబు, వీరారెడ్డిపల్లి ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, తుర్కపల్లి మండల కాంగ్రెస్ కాంటెస్టెడ్



జడ్పీటీసీ భూక్యా రాజా రామ్ నాయక్, ఆలేరు ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు నిఖిల్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రామగోని వెంకటేష్, ఎస్టీ సెల్ కార్యదర్శి పవన్ రాజ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బానోత్ నాయక్, మండల నాయకులు దారావత్ భిక్షపతి నాయక్, వెంకటేష్ నాయక్, శ్రీను నాయక్, దేవేందర్, మహేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రి చేయడానికి తెలంగాణ ఉద్యమకారులంతా ఏకం కావాలి

భువనగిరి ప్రభాతవార్త:

14 సంవత్సరాలు వనవాసానికి వెళ్లి నా ఇంటికి నేను తిరిగి వచ్చానని, ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారుడు జిట్ట బాలకృష్ణా రెడ్డి అన్నారు. ఆయన ఫామౌజులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంఒల మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేసి, ఎంతోమంది త్యాగధనులు ప్రాణాలను అర్పించిన విషయం అందరికీ తెలిసిందే. ఉద్యమ వీరుడూ ఉద్యమబిడ్డలను అందరినీ ఏకం చేసి గాంధేయ మార్గంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకొచ్చిన ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు ఈ ప్రాజెక్టు ద్వారా మినీ ప్రాజెక్టులు ఎన్నో నిర్మాణం చేసుకొని చెరువు కుంటలు నింపుతున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఎక్కడ చూసినా చెరువులన్నీ కూడా నిండుకుండలా ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వ హాయంలో నిరుపేదలకు ఎన్నో రాయితీలు కల్పిస్తుందని, ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని, వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, రేషన్ బియ్యం, రైతుబంధు, ఆపద్బంధు, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మి, రాజీవ్ స్వగృహ ఇల్లు మంజూరులాంటి పథకాలు అందజేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని ప్రపంచ దేశాలు అబ్బురపరిచే విధంగా రూపకల్పన చేశారన్నారు. రెండు పర్యాయాలు గెలిచిన భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డి సైతం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి భువనగిరిని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దామన్నారు. భువనగిరి మండల ప్రాంతంలో ట్రిబుల్ ఆర్ సమస్య రైతులతో ముడిపడి ఉందని, ప్రభుత్వం ఏర్పడగానే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వద్దకు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో కేసీఆర్ వద్దకు వెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. మూడోసారి భువనగిరి ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డి, ఆలలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిలను అత్య ధిక మెజారిటీతో గెలిపా ంచు కోవాలని




కార్యకర్తలను కోరారు. నేడు వేములకొండ నుండి టీఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. పైళ్ల శేఖర్ రెడ్డి, గొంగిడి సునీత మహేందర్ రెడ్డిల గెలుపు కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 సీట్లలో బీఆర్ఎస్ జెండా ఎగరవేసేందుకు ఉద్యమకారులంతా ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులంతా పక్కదారి పట్టకుండా ఐక్యతతో ఉండి మూడోసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును బలపరిచి ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీ నాయకుల విస్తృతప్రచారం

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీ గాంధీనగర్‌లో 4వ తేదీన జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. గాదరి కిషోర్ కుమార్‌కు హ్యాట్రిక్ గెలుపే లక్ష్యంగా పార్టీ పదేళ్లలో చేసిన అభివృద్ధి పనులు, చేయబోయే పనుల గురించి బిఆర్ఎస్ మేనిఫెస్టోను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో 4వ బూత్ ఇన్చార్జీలు బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు కురేళ్ల పరమేష్, మున్సిపాలిటీ అధికారి యూత్ ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్, యువజన నాయకులు కూరెళ్ళ, రాజశేఖర్, కూరెళ్ళ శ్రీశైలం, కూరెళ్ళ నాగరాజు, కూరెళ్ళ సతీష్, కూరెళ్ళ కిషోర్, కూరెళ్ళ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీలోకి చేరిక

మోత్కూరు ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీ కొండగడపకు చెందిన సుమారు పదిమంది కార్యకర్తలు నాగారంలో తుంగతుర్తి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామ చంద్రయ్య సమక్షంలో పోచం సోమయ్య ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం వస్తే బీసీలకు ప్రాధాన్యత కల్పించడం కేంద్రంలో అవినీతి రహిత పాలన కేంద్ర సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడం నచ్చి భారతీయ జనతా పార్టీలో చేరామని తెలిపారు. చేరిన వారిలో వరికుప్పల యాదయ్య, వరికుప్పల శ్రీనివాస్, శివరాత్రి సర్సయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ మోత్కూర్ మండల అధ్యక్షునిగా అవిశెట్టి కిరణ్

మోత్కూరు ప్రభాతవార్త:



యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా అవిశెట్టి కిరణ్‌ను నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ..తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానని ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకై కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడతానని అన్నారు. తన నియామకానికి సహకరించిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిచ రాజగోపాల్ రెడ్డి, రామ్‌రెడ్డి, దామోదర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్తకాపు శివసేనారెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, పార్లమెంట్ ఇంచార్జ్ నాగిరెడ్డి సందీప్ రెడ్డి, మమతా నాగిరెడ్డి వెలిమినేటి సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, మాజీ తుంగతుర్తి అసెంబ్లీ ప్రెసిడెంట్ నాయని ప్రవీణ్, గుండగోని రామచంద్రు, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వెంకట్ కారుపోతుల. ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు నిమ్మల శ్రీనివాస్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

# దేశ రక్షణ, జాతీయ భావాల పెంపుకు బిజెపికి మద్దతు తెలపండి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*

దేశ రక్షణ, జాతీయ భావాల పెంపుకోసం బిజెపి పార్టీకి మద్దతు తెలపాలని హుజూర్‌నగర్ బిజెపి అభ్యర్థి చల్లా శ్రీలతారెడ్డి కోరారు. మంగళవారం స్థానికపాత నేరేడుచర్లలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో పార్టీ కార్యకర్తలు, కుటుంబసభ్యులతో కలిసి ప్రచార రథాలకు వాహనపూజ చేసి మున్సిపాల్టీలోని పలు వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీలతారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వనిధులతో పథకాలు అమలు చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ యువతకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం యువత ఉపాధి కల్పన కోసం ముద్ర రుణాలతోపాటు అనేక అవకాశాలు కల్పిస్తుందని పేర్కొన్నారు. అనంతరం పట్టణానికి చెందిన ఏలూరు రేవంత్‌రెడ్డి, నలబోలు విజయలక్ష్మిలు బిజెపి పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్య క్రమంలో బిజెపి రాష్ట్ర కమిటి



సభ్యులు బాల వెంకటేశ్వర్లు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు అంబళ్ల నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, మండల అధ్యక్షులు విజయ్‌కుమార్, విజయభాస్కర్‌రెడ్డి, అంజయ్య, కోటిరెడ్డి, కొండా హరీష్, కిరణ్, సైదులు, శ్రీను, వెంకటేశ్వర్లు, సతీష్, వేణుతదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే సమగ్రాభివృద్ధి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొణతం సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డిలు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపాల్టీపరిధిలోని2, 3 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన భవిష్యత్ మనమే నిర్ణయించుకోవలసిన సమయం ఆసన్నమైందని, ఓటర్లు ఆలోచించి అభివృద్ధి చేసిన పార్టీకి ఓటేయాలని కోరారు. సిఎం కెసిఆర్ చేస్తున్న అభివృద్ధికి సహకరిస్తూ మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.



బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయడానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, కౌన్సిలర్ కరీముల్లా, రమేష్‌బాబు, చంద్రశేఖర్, కళావతి, రాములు, సైదిరెడ్డి, సుందరయ్య, పుష్ప, సోమిరెడ్డి, జాని, శ్రీనివాసరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్యాట్ ఒలంపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 7 ప్రభాతవార్త*



నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ (క్యాట్) ఒలంపియాడ్ లెవల్ 1 పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావుతెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో ఒలంపియాడ్‌లో ప్రతిభ చూపించిన విద్యార్థులకు ధృవపత్రాలు అందజేసి మాట్లాడారు. విద్యార్థులు చిన్నతనం నుండే పోటీ పరీక్షలపై అవగాహన కల్పించేందుకు ఒలంపియాడ్ పరీక్షలలో పాల్గొనే విధంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పాఠశాల నుంచి 85 మంది విద్యార్థులు హాజరు కాగా 65 మంది సెకండ్ లెవల్‌కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌సాగర్, శ్రీనివాసరెడ్డి, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, అచ్చయ్య, గోవర్ధన్, రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు మేలు చేయడమే ప్రధాన ఆశయం

*మేళ్ళచెరువు నవంబర్ 7 ప్రభాతవార్త*



మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మేలు చేయడమే ప్రధాన ఆశయంగా పని చేస్తున్నామని అన్నారు. కెసిఆర్ పాలనలో అనేక ప్రజా సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి మేలు చేశామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ఇంటింటికి ప్రచారం చేయాలని, నాయకులు, కార్యకర్తలంతా ఐకమత్యంగా పని చేసి భారీ మెజార్టీతో సాధించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపిటిసి సోమిరెడ్డి మంగమ్మ వెంకటరెడ్డితోపాటు 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన మంగమ్మ, శ్రీనివాసరెడ్డి, సైదిరెడ్డి, నర్సింహారెడ్డి, రాముడు, వెంకన్న, జనార్ధన్‌రావు, భూపతి, సరస్వతి, భూమయ్య, ఆదెమ్మలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సమావేశంలో గట్టు శ్రీకాంత్‌రెడ్డి, కాసోజు శంకరమ్మ, పందిళ్లపల్లి శంకరరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, ముడెం రామలింగారెడ్డితోపాటు పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ శాసనసభ స్థానానికి ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో జగదీష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం నామినేషన్ దాఖలు చేసిన వారిలో గంగిరెడ్డి కోటిరెడ్డి, తండు ఉపేందర్, జాజుల శ్రీనివాస్‌లు ఉన్నారు.

# ఈనెల 10న న్యాయవాదుల సమావేశం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్‌లో మేళ్లచెరువు రోడ్డులో గల శ్రీలక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 10న హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సమావేశం నిర్వహిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30వ తేదీన హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గంనుండి బార్ అసోసియేషన్ తరుపున ఎవరి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని అంశంపై సుదీర్ఘంగా చర్చించి మెజార్టీ సభ్యుల అభిప్రాయం మేరకు తగు నిర్ణయం తీసుకొని తీర్మానాన్ని ఆమోదించుట కొరకు చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. న్యాయవాదులంతా ఈ సమావేశానికి హాజరై తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*



ఈనెల 30న జరిగే హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గెలుపును కోరుతూ ఆ పార్టీ నాయకులు మంగళవారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 205, 222, 229 బూత్‌లలో గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి మేనిఫెస్టోలోని ఆరు హామీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. 10వ వార్డులో నాయకులు కనకదుర్గమ్మదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్నగౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, సాముల శివారెడ్డి, పల్లపు వెంకటేశ్వర్లు, మధిర ప్రతాప్‌రెడ్డి, బచ్చు రామారావు, దాసా నాగేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, కస్తాల శ్రావణ్, సురేష్, సాయికుమార్, బాచిమంచి గిరిబాబు, కోటయ్య, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, కృష్ణారెడ్డి, అరవిందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, సురేష్‌రెడ్డి, యోహాన్, గురువర్మ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

## ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

*మేళ్ళచెరువు నవంబర్ 7 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలని, ప్రతి 100 మంది ఓటర్లకు సమన్వయకర్తను ఏర్పాటు చేయాలని, ప్రతి100 మంది ఓటర్లకు వాట్సప్ గ్రూప్‌లు ఏర్పాటు చేసి విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా పని చేసి భారీ మెజార్టీ సాధించాలని కోరారు. ఈ సమావేశంలో కొట్టె పద్మసైదేశ్వరరావు, చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ఎరగాని నాగన్నగౌడ్, కాకునూరి భాస్కర్‌రెడ్డి, శెట్టి రామచంద్రరావు, ఇరిగెల రామకృష్ణారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలనుఉపయోగించుకోవాలి

*మేళ్ళచెరువు నవంబర్ 7 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం విశ్రాంత ఉద్యోగసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో సంఘ అధ్యక్షులు కర్నాటి లక్ష్మినర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి నెలలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తామని ప్రజలంతా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు శ్రీనివాస్, పృధ్వి, రవికుమార్, సంఘబాధ్యులు పసుపులేటి అంజయ్య, నేర్నకంటి బుచ్చయ్య, కాచిరాజు లక్ష్మినరసింహారావు, షేక్ మస్తాన్, సుగుణమ్మ, ప్రతాప్‌రెడ్డి, పుల్లయ్యతోపాటు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 9న వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణంలోని శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 9న వైభవంగా నిర్వహించడానికి ఆలయ ధర్మ కర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈనెల 9న ఉదయం 6 గంటలకు సుప్రభాతసేవ, 7గంటలకు పంచామృత సహిత నానాగంధ అన్నాభిషేకము, లక్ష కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమం, రాత్రి 7గంటలకు పవళింపు సేవ నిర్వహించనున్నట్లు తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఎటువంటిఅసౌకర్యాలు, ఇబ్బందులు కలగకుండా ఆలయ ధర్మకర్తలు పాల్వాయి శ్రీను, పాల్వాయి రమేష్‌లు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 7 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ సహకారంతో మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు, ఆరీ ఎలకు చీరెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలైన పారిశుద్ధ్య కార్మికులకు వారి సేవలు గుర్తించి పెద్దమనసుతో రావులపల్లి ప్రసాద్ చీరెలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ కొణతం సీతారాంరెడ్డి, సుంకర క్రాంతి కుమార్, కొప్పుల రంగారెడ్డి, గుండా సత్యనారాయణ, యూసఫ్, లక్ష్మారెడ్డి, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో ప్రజలకు సేవ చేస్తా

*తిరుమలగిరి 07 (ప్రభాతవార్త*



మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే శక్తివంచన లేకుండా అంకితభావంతో తుంగతుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి రాష్ట్రంలోని నెంబర్‌వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని తుంగతుర్తి ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని తొండ, మర్రికుంట తండా, వెలిశాల, సిద్ది సముద్రం, మొండిచింత తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పర్యాయాలు తుంగతుర్తి నియోజవర్గ ప్రజలు నన్ను ఆదరించి గెలిపించినందుకు అన్ని గ్రామాలకు మంచినీళ్లు, రహదారులు, సిసి రోడ్లు వేయించానని చెప్పారు. గోదావరి జలాల ద్వారా తుంగతుర్తి నియోజకవర్గంలోని చివరి భూములకు నీరు అందించి బీడు భూములను పచ్చని పంట పొలాలుగా మార్చడానికి నీరందించామని రైతులు వరి పంట అధిక దిగుబడి సాధించారని అన్నారు. గ్రామాల్లోని రైతులకు పెట్టుబడి ఎకరాకు సంవత్సరానికి 10 వేలు, రైతు ఏ కారణం చేతనైన చనిపోయిన ఐదు లక్షల భీమా కల్పించామని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీని ఆదరించి మరోసారి కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని చెప్పారు. కెసిఆర్ ముఖ్యమంత్రి అయితే పింఛన్లను 3000 నుండి 5000 రూపాయల వరకు దశలవారీగా పెంచి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, తొండ గ్రామ సర్పంచ్ శతవాహనరావు, గోపాల్‌రెడ్డి, రామాంజనేయులు, పట్టణశాఖ అధ్యక్షులు తిరుమణి యాదగిరి, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యర్థి ఎవరైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే

*తిరుమలగిరి 07 (ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరైనా గెలుపు కాంగ్రెస్‌దే ఖాయమని తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గంలో గాదరి కిషోర్‌కుమార్ పరిపాలన అన్ని రంగాలలో విఫలమైందని ఆయన పరిపాలనకు చరమగీతం పాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గంలో రుద్రమ చెరువు రిజర్వాయర్ తుంగతుర్తిలో వంద పడకల ఆసుపత్రి, తిరుమలగిరిలో బస్ డిపో ప్రభుత్వ జూనియర్ కళాశాల, నూతనకల్‌లో పలు గ్రామాలకు బీటీ రోడ్ల రహదారులు మంజూరు చేయిస్తానని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని వారు విమర్శించారు. ప్రభుత్వ పనితీరుపై, స్థానిక బిఆర్ఎస్ నాయకుల అరాచకాలపై ప్రశ్నిస్తున్న యువకులపై పలుమార్లు దౌర్జన్యంగా దాడులకు పాల్పడ్డారని ఇలాంటి వారికి మరోకసారి ఓటు వేసే అవకాశం ఇవ్వద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. దళిత బంధు పథకంలో 100 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. పలు మండలాల్లో రైతుల భూములు బలవంతంగా కబ్జా చేశారని ఎదురు తిరిగిన రైతులను హత్య చేశారని మళ్లీ బిఆర్ఎస్ గెలిస్తే అందరి భూములు కబ్జా చేస్తారని ఇలాంటి వారికి ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, జాజిరెడ్డిగూడెం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, తుంగతుర్తి మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్, శాలిగౌరారం మండల అధ్యక్షులు సుధాకర్, అడ్డగూడూరు మండల అధ్యక్షులు లింగయ్య, జాజిరెడ్డిగూడెం మండల అధ్యక్షులు సత్యం, నాగారం మండల అధ్యక్షులు తొడుసు లింగయ్య, తిరుమలగిరి పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

*కొండమల్లేపల్లి 07 (ప్రభాతవార్త*



పత్తి పంటను సాగు చేసినటువంటి రైతులు పత్తిని సిసిఐ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని మార్కెట్ కార్యదర్శి కిరణ్‌కుమార్, వ్యాపారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని హైదరాబాద్ రోడ్డు కేశ్యా తండా వద్ద ఉన్నటువంటి హైదరాబాద్ కాటన్ మిల్లు వద్ద కొబ్బరికాయ కొట్టి పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గంలో 5 మిల్లులలో సిసిఐ కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని ఇప్పటివరకు పిఏ పల్లి, కొండమల్లేపల్లి మండలాల పరిధిలోని ఉన్న శివగణేష్, శ్రీ తిరుమల, హైదరాబాద్ కాటన్ మిల్లులలో మూడు చోట్ల సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని అన్నారు. 8 శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.7020 నుంచి 6970, 9 శాతం తేమ ఉన్న పత్తికి రూ.6949 నుంచి 6900, 10 శాతం తేమ ఉన్న పత్తికి రూ.8879 నుంచి 6830 రూపాయలు, 11 శాతం తేమ ఉన్న పత్తికి రూ.6800 నుంచి 6760 రూపాయల వరకు, 12 శాతం తేమ ఉన్న పత్తికి రూ.6739 నుండి 6691 రూపాయల మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ప్రతి రైతు పత్తిని తీసుకవచ్చేటప్పుడు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, బ్యాంక్ అకౌంట్ జీరాక్స్ పేపర్లను తీసుకరావాలని అన్నారు. పత్తి రైతు సోదరులు పత్తిని కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకోని వచ్చే క్రమంలో నాణ్యత ప్రమాణాల దృష్ట్యా పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కాటన్ మిల్ నిర్వాహకులు టి.వి.ఎన్.రెడ్డి, మార్కెట్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేసి కుటుంబ పాలనను అంతం చేయాలి

*నాగారం 07 (ప్రభాతవార్త*



తుంగతుర్తి నియోజకవర్గంలో బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ కుటుంబ పాలనను అంతం చేయాలని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. మంగళవారం నాగారం, వర్ధమా నుకోట గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ నాయకులు మాత్రమే లాభపడ్డారని సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే రౌడీ రాజకీయాలను ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కడియం కళ్యాణ్‌చందర్, మల్యాపురి చిరంజీవి, నర్సింగ వెంకన్న, మహేందర్, కొమిరెల్లి, సోమేష్, రమేష్, కిరణ్, సైదులు తదితరులు ఉన్నారు.

## ఉరేసుకోని రైతు ఆత్మహత్య

*కొండమల్లేపల్లి 07 (ప్రభాతవార్త*

అప్పుల బాధ తాళలేక రైతు ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొత్తబావి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తబావి గ్రామానికి చెందిన మావిళ్ల సాలయ్య యాదవ్(45) తనకున్న ఎకరాల పొలంలో వ్యవసాయం సాగు చేస్తున్నాడు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా తన పొలంలో పత్తి పంటను సాగు చేశాడు. వర్షాలు సక్రమంగా లేక పత్తి పంట దిగుబడి రాకపోవడంతో పంట సాగు కోసం తెచ్చిన అప్పులు పెరిగిపోవడంతో అప్పులను ఎలా తీర్చాలో అన్న బెంగతో మనస్థాపానికి గురైె రైతు సాలయ్య మంగళవారం ఉదయం ఇంటి నుంచి పొలం వద్దకు వెళ్లి పొలంలో ఉన్న రేకుల రూమ్‌లో ఇనుప పైపుకు తాడుతో ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. భర్త ఇంటికి రాకపోవడంతో తన భార్య ఉదయం 9 గంటలకు పొలం వద్దకు వెళ్లి చూడగా రేకుల షెడ్డులో ఉరేసుకోని మృతి చెంది ఉండడంతో వెంటనే సమాచారం గ్రామస్తులకు, పోలీసులకు ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకోని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య వెంకటమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేయనున్నట్లు ఎస్ఐ వీరబాబు తెలిపారు.





## 13న దీపావళి నోములు, వ్రతాలు జరుపుకోవాలి

*శాలిగౌరారం 07 (ప్రభాతవార్త*



ఈ సంవత్సరం దీపావళి కొత్త నోములు లేవని శాలిగౌరారం మండల పురోహితులు తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నవంబర్ 11వ తేది శనివారం రాత్రి తెల్లవారితే ఆదివారం ఉదయం 4 గంటల నుండి మంగళహారతులు, నరక చతుర్థశి, 12వ తేది ఆదివారం ఉదయం దైవ దర్శనం, పండుగ వేడుకలు, ధనలక్ష్మి పూజలు రాత్రి వరకు నిర్వహించుకోవాలన్నారు. 13వ తేది సోమవారం ఉదయం నుంచి రాత్రి వరకు కేదారేశ్వర, గౌరీ వ్రతాలు, నోములు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పురోహితులు రామడుగు వెంకటరామశర్మ, వావిలాల వేణునాథ శర్మ, వావిలాల రామలింగయ్య శర్మ, సుబ్రమణ్య శర్మ, వెంకటేశ్వర శర్మ, రామకృష్ణ శర్మ, లక్ష్మీనరసింహశర్మలు ఉన్నారు.

## కాంగ్రెస్ క్యాడర్ ఎదురుచూపు

*శాలిగౌరారం 07 (ప్రభాతవార్త*



తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గాలలో అభ్యర్థుల ప్రకటన ఇంకా వెలువడకపోవడంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎదు రు చూస్తున్నారు. ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గాదరి కిషో ర్‌కుమార్ నియోజకవర్గం మొత్తం ప్రచారం కొనసాగిస్తు న్నారు. ఇప్ప టికైనా అభ్యర్థులను ప్రకటించి కాంగ్రె స్‌లో ఉత్సా హం నింపా లని కార్యకర్తలు భావిస్తున్నారు. ఇప్పటికి ప్రకటించకపోవడానికి కారణం సూర్యాపేట నియోజవర్గ అభ్యర్థి ప్రకటించకపోవడం ఉండవచ్చు అని భావిస్తున్నారు. మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అభ్యర్థి కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉన్నప్పటికి అభ్యర్థి కోసం వేచి చూస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాల మీద దామోదర్‌రెడ్డికి పట్టు ఉండడంతో అభ్యర్థుల విషయంలో ఎటు తేల్చుకోలేకపోతున్న అధిష్టానం. అయోమయంలో పడ్డ కాంగ్రెస్ కార్యకర్తలు. ఈరోజు లేదా రేపు ప్రకటించే అవకాశం ఉందని కార్యకర్తలు భావిస్తున్నారు. అభ్యర్థిని ప్రకటించిన తదుపరి ప్రచార పర్వం జోరుగా కొనసాగిస్తామని కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## దేవరకొండలో నేడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్ ప్రచార పర్యటన

*దేవరకొండ (రూరల్) 07 (ప్రభాతవార్త*

నేడు (బుధవారం) నాడు దేవరకొండ మండలంలో దేవరకొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బాలునాయక్ ప్రచార పర్యటన ఉంటుందని దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ప్రచార పర్యటన వివరాలను తెలియజేశారు. ప్రచార కార్యక్రమాన్ని ప్రతి ఒక్క కార్యకర్త విజయవంతం చేయాలని ఆయన కోరారు. ప్రచారంలో ప్రతి ఒక్కరు పాల్గొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ప్రచార వివరాలను వివరించారు. ఉదయం 8 గంటలకు శక్క తండా, 8.30 బండమీది తండా, 9.00 కొర్ర తండా, 9.30 మైనంపల్లి, 10 గంటలకు బ్రిడ్జి తండా, 10.30 మర్రిచెట్టు తండా, 11.00 గుడి తండా, 11.30 శాకేల్లి, 11.45 అమ్మటోనిగూడెం, 12.00 మడమడక, 1 గంటలకు చింతబావి, 2.00 తెలుగుపల్లి, 2.30 మంగలోనిబావి, 3.00 తాటికోల్, 5 గంటలకు పైదోనివంపు, 6.00 కసారంలో ప్రచార కార్యక్రమాలను విజయవంతం చేయాలని శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

# ఓటు అడిగే హక్కులేని కాంగ్రెస్‌కు ఓటేస్తే 20 సంవత్సరాలు అభివృద్ధి వెనక్కి

### -డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

### -కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

**రాజాపేట ప్రభాతవార్త:**

గత పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కనీసం రూ.లక్ష కూడా పని చేయలేదని, ఓటు అడిగే హక్కు లేని కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఆలేరు నియోజకవర్గం 20 సంవత్సరాలు అభివృద్ధికి నోచుకోకుండా వెనక్కి వెళ్తుందని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రాజాపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.5వేల కోట్లు అభివృద్ధి పనులు చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే మరింత అభివృద్ధి పనులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఓటు అభివృద్ధికి దోహదపడాలని నిరోధకం కావద్దని అన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని రాజాపేట మండల పార్టీ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిలు ప్రారంభించారు. మొదటగా కొత్తజాల గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. సుమారు 300 మంది కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి సింగారం, కుర్రారం, చల్లూరు గ్రామాలకు చెందినవారు గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి ఆహ్వానించారు. సింగారం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాజీ పాల చైర్మన్ కొవ్వూరి కర్ణాకర్ రెడ్డి, తమ్ముడి నాగరాజు, జాప కుమార్ మరో వందమంది, కుర్రారం మాజీ అధ్యక్షులు నీల నరసయ్య, ముదిరాజ్ బొడ్డు భాస్కర్, గుర్రాల మధు, వల్లూరి మహేష్, ఎర్రగుంట కిషన్ మరో వందమంది, చల్లూరు గౌడ సంఘం అధ్యక్షులు తిరుమల బాలయ్య, నంగునూరి



లక్ష్మీనారాయణ గౌడ్, మాటూరి సత్యనారాయణ, ఉప్పల నరసయ్య మరో వందమంది బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్లు చింతలపూరి వెంకట్ రామ్ రెడ్డి, గొల్లపల్లి రామ్ రెడ్డి, ఆర్కాల గాల్ రెడ్డి, సట్టు తిరుమలేశ, సంధిలా భాస్కర్ గౌడ్, ఎర్రగోకుల జస్వంత్, గుంటి మధుసూదన్ రెడ్డి, గుర్రం నరసింహులు, చింతల దాస్, కాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, రేగు సిద్ధులు, కరాటే బాలు, పాండరీ, రేకులపల్లి మల్లారెడ్డి, గుంటి కృష్ణ, బూత్కూరి నరసింహ రెడ్డి, ఎర్రగోకుల రాజు, బోనాల వెంకటేష్, కర్ల కరుణాకర్ రెడ్డి, సామల రమేష్, చింతల కోటయ్య, కూతురు లింగం తదితరులు పాల్గొన్నారు. ఆలేరు నియోజకవర్గ గొంగిడి యువసేన ప్రధాన కార్యదర్శిగా గౌటే సాయిని నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేసిన గొంగిడి మహేందర్ రెడ్డి అభినందించారు.

# బీఎస్పీ పార్టీ ఇంటింటి ప్రచారం

**చింతపల్లి ప్రభాతవార్త:**

బహుజన సమాజ్ పార్టీ చింతపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో బీఎస్పీ పార్టీ దేవరకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ముడావత్ చౌహాన్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంగళవారం మండలంలోని సాయి రెడ్డిగూడెం, నరసింహపురం, కిష్టారాంపల్లి, పీకే మల్లేపల్లి, ఎం.మల్లేపల్లి, రాయినిగూడెం వివిధ గ్రామాలలో గడప గడపకు పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను అందిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ చౌహాన్ మాట్లాడుతూ.. బహుజన రాజ్యంలో ప్రనతి మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్‌లు, మండలానికి ఒక సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, భుమి లేని నిరుపేదలకు ఒక ఎకరం భూమి ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈసారి చింతపల్లి మండలం ప్రజలు బహుజన సమాజ్ పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించగలరని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు వారాల ఆంజనేయులు



యాదవ్, చింతపల్లి మండల అధ్యక్షుడు ముదిగొండ మొగులయ్య, కంబల్లపల్లి గిరి, వెంకటేష్, బాంసెఫ్ రాజారావు, కొండ్రపల్లి రమేష్, మహిళా కన్వీనర్లు లలితా, సహని, జనరల్ సెక్రెటరీ ఎర్ర యాదయ్య, బాలకృష్ణ, హనుమ నాయక్, భరత్, సైదుల్, శంకర్, మహేష్, జగన్, సతీష్, అజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తా

### -బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వండి

### -ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:**



జరిగే ఎన్నికలలో ఆర్య వైశ్యులు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించి అభ్యర్థుల గెలుపుకు సహకరించాలని భువనగిరి పార్టీ అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన జిట్టా బాలకృష్ణారెడ్డితో కలిసి పాల్గొని ప్రసంగించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేసీఆర్ ముఖ్యమంత్రితో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యుల సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని పేద ఆర్యవైశ్యుల అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఖాళీ స్థలం ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు రాచమల్ల రమేష్, గోమారి సుధాకర్ రెడ్డి, మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పసుపునూరి నాగభూషణం, జిల్లా వెంకటరమణ, బచ్చు నాగేందర్, కౌన్సిలర్ చిన్న స్వాతి మహేష్, కూరెళ్ళ శ్రీనివాస్, గాది శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో గొంగిడి సునీత

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదగిరిగుట్టలోని అన్ని వార్డులలో గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రజలతో మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందుకు ఆలేరు నియోజకవర్గ పరిస్థితి మరి తెలంగాణ సాధించుకున్న ఈ పది సంవత్సరాలలో ఆలేరు నియోజకవర్గం ఎంత అభివృద్ధిలో ఉంది అనే విషయాన్ని ప్రజలకు వివరిస్తూ యాదాద్రి అభివృద్ధిని గురించి ప్రజలకు చెబుతూ ఈ ఎన్నికలలో బీఆర్ఎస్ మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటును అభ్యర్థించారు. ముచ్చటగా మూడోసారి అందరూ ఆశీర్వదించి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కారు గుర్తుపైన ఓటు వేసి అలాగే ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కారు గుర్తుపైన ఓటు వేసి మూడోసారి కూడా గెలిపించాలని కోరుకుంటూ ఇంకా ఆలేరు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మరోసారి కల్పించాలని కోరుకుంటూ ప్రచారంలో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే వెంట నడుస్తూ ప్రచారం జరిపించారు.



# నేడు యూత్ కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం

**కట్టంగూర్, నవంబర్ 7, ప్రభాతవార్త**

నకిరేకల్ నియోజకవర్గస్థాయి యువజన కా ంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశాన్ని ఈనెల 8వ తేదీన కట్టంగూర్ మండలకేంద్రంలోని పిఆర్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున న్నట్లు కట్టంగూర్ యువజన కా ంగ్రెస్ అధ్యక్షులు కాపుగంటి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు కాపుగంటి నరేష్ అందించిన వివరాల ప్రకారం రాష్ట్ర ఇన్‌చార్జి సురభి ద్వివేది, రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి జ్యోతిష్,జిల్లా అధ్యక్షులు రాజారమేష్‌లతోపాటు నకిరేకల్ నియోకవర్గ కా ంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంలు ముఖ్య అతిథులుగా రానున్నారన్నారు.ఈసమావేశానికి నియోజక వర్గంలోని యువజన కా ంగ్రెస్ నాయకులు పెద్దఎత్తున హాజరై దిగ్విజయం చేయాలని, ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో నకిరేకల్ నియోకవర్గంలో కా ంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన గాంధీనగర్‌వాసులు


**కట్టంగూర్, నవంబర్ 7, ప్రభాతవార్త**



జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన దాదాపు 50మంది వివిధ పార్టీలకు రాజీనామా చేసి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కా ంగ్రెస్‌పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి వీరేశం పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన కా ంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్,లక్ష్మయ్య, చలమంద, మహేష్, శ్రీను, నరేష్, వెంకన్న, శిరిశాల వెంకన్న పాల్గొన్నారు.

# పలువురికి కుటుంబాలకు వీరేశం పరామర్శ

**నకిరేకల్, నవంబర్ 7, ప్రభాతవార్త**



నకిరేకల్ మండలం తాటికల్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన మాగి ఎల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను మంగళవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వేముల వీరేశం పరామర్శించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోపాల్ ఆటో యూనియన్ నాయకుడిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో బోళ్ల వెంకటరెడ్డి, కంపసటి శ్రీనివాస్‌యాదవ్, గాజుల సుకన్య, గాదగోని కొండయ్య, గాజుల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కుంభం ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన చీముల కొండూరు సర్పంచ్

**భువనగిరి ప్రభాతవార్త:**

భువనగిరి మండల చీమలకొండూరు బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ జీలుగ సతీష్ పవన్, వీరవెల్లి మాజీ ఎంపీటీసీ రేగు జంగులు యాదవ్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన కేసీఆర్‌ని గద్దె దించి సబ్బండ వర్గాలకు న్యాయం చేసే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని విజ్ఞప్తి చేశారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చిన పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి నియోజకవర్గం చేసింది శూన్యమని విమర్శించారు. జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి తనను గెలిపించాలని కోరారు.



# కాంగ్రెస్‌కు ఓట్లేస్తే ఎనకటి కష్టాలు తప్పవు

### అందరికీ దళిత, బిసి బంధు పథకం : భువనగిరి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి



**బీబీనగర్, నవంబర్ 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో దళితులను, బిసిలను ధనవంతులుగా చేయాలన్న లక్ష్యంతోనే సిఎం కేసిఆర్ దళిత బంధు, బిసి బంధు పథకాలను తీసుకువచ్చాడని, అందరికీ ఈ పథకాలను అందించడమే లక్ష్యంగా నిరంతరం పాటుపడుతున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, తాజా ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గుర్రాలదండి, జంపలిల, నీలతండా, పెద్ద పలుగు తండా, మాదారం, రావి పహాడ్ తండా, రావిపహాడ్, మొగ్దుంపల్లి, గొల్లగూడెం, నీలంబావి గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజవకర్గంలో ఎవ్వరికి ఇప్పటి వరకు దళిత బంధు పథకం ఇవ్వలేదని, ఎన్నికల తర్వాత అందరికీ దళిత బంధు పథకాన్ని అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో ఎలాంటి ఆపోహలకు గురి కావద్దని, ప్రతిపక్షాల మాటలను నమ్మవద్దన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని పల్లెలన్నీ గతంలో ఎన్ని కష్టాలకు.. నష్టాలకు గురైనయో మీకు అందరికీ తెలుసు అని, అలాంటి పరిస్థితి ఇప్పుడు లేదన్నారు. ఒకప్పుడు వ్యవసాయం దండగన్న గ్రామాల్లో నేడు వ్యవసాయాన్ని పండుగలుగా చేసకుంటున్నారన్నారు. గతంలో అప్పులు కట్టలేక రైతులు ఎన్ని తిప్పలు పడ్డారు.. మీ అందరికీ తెలుసని, ఇలాంటి పరిస్థితి రైతులు ఎదుర్కొవద్దని వ్యవసాయానికి ఎరువులు, వ్యవసాయ పెట్టుబడి, రైతు బంధు, బీమా లాంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సిఎం కేసిఆర్‌దేనన్నారు. తెలంగాణలోని నిరుపేదలకు అసైన్డ్ భూములను రెగ్యూలరైజ్ చేసి వాటిని అమ్ముకునే హక్కును కూడా ప్రభుత్వం కల్పించనున్నట్లు తెలిపారు. నిరుపేదలకు సన్నబియ్యం అందజేయనున్నామన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు సౌభాగ్య లక్ష్మీ పథకం, పెన్షన్లు పెంపు, రైతు బీమా తరహాలోనే రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబానికి రూ.5 లక్షల బీమా, రూ.15 లక్షల ఆరోగ్య బీమా పరిమితి పెంపు, రైతు బంధు సాయం ఎకరాకు రూ.16 వేలకు పెంపు, నియోజవకర్గం పేదలకు రెసిడెన్షియల్ స్కూల్ మహిళా సమైఖ్యలకు సొంత భవనాలు వంటి కేసిఆర్ భరోసా పథకాలను ప్రభుత్వం తీసుకురానుందన్నారు. ఇలా ఎన్నో పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకురానున్నందన్నారు. తెలంగాణ ఆగం చేయడం కోసం ప్రతిపక్ష పార్టీలు కుట్రలు పన్నుతున్నదన్నారు. రాష్ట్రంలో కేసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమౌతుందని, కారు గుర్తుకు ఓటేసి నియోజవకర్గంలో రాష్ట్రంలో, బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలు నమ్మవద్దన్నారు. వారి మాటలు నమ్మితే నోటికాడికి వచ్చిన బుక్క దూరమైనట్లేనన్నారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా బిజెపి నుంచి రాజు నాయక్‌తో పాటు పలువురు పైళ్ల సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, రైతు సమన్వయ కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్, చింతల సుదర్శన్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చీర ఐలయ్య, సుధాకర్‌రెడ్డి, గోళి పింగల్‌రెడ్డి, గాదె నరేందర్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, మల్లగారి శ్రీనివాస్‌గుప్తా, ఎండి.అక్బర్, నారగోని మహేష్‌గౌడ్, ఆల్వ మోహన్‌రెడ్డి, జక్కి నగేష్, సర్పంచులు లాలు నాయక్, దంతూరి బాలరాజు, బుచ్చాలు నాయక్, శ్రీను, మంచాల రవికుమార్, బొర్ర రమేష్, మన్నె బాలరాజు, గుంటుపల్లి లక్ష్మీనారాయణ తదితరులున్నారు.



## ఓ.పి.ఓ ల శిక్షణా తరగతులు తాత్కాలికంగా వాయిదా

### కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు



**సూర్యాపేట, నవంబర్ 7, ప్రభాతవార్త:** ఈ నెల 8న నిర్వహించే ఓపిఓల శిక్షణా తరగతుల కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్. వెంకట్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి శిక్షణా కార్యక్రమం వివరాలు తెలియజేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు, మండల విద్యాశాఖాదికారులు ఎన్నికల నిర్వహణపై తమ పరిధిలో గల ఎన్నికల సిబ్బందితో ఈ నెల 10న సమావేశాలు నిర్వహించుకోవాలని ఎంఈఓ ల ఆధ్వర్యంలో నిర్వహించుకునే శిక్షణా తరగతుల అధికారులు, సిబ్బంది ఎపిక్ కార్డులు వెంట తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించారు.

## ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవి: కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్



**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** ఎన్నికల విధులు అత్యంత కీలకమైనవని, ఏదశలోను తప్పిదాలకు తావివ్వకుండా సమర్ధవంతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అన్నారు. మంగళవారం నాడు కలెక్టర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో పోలింగ్ అధికారుల, సహాయ పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. శిక్షణకు హాజరైన పోలింగ్ అధికారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాటా్లడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు సంబందించి ఏలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా ఎన్నికలు జరిపేందుకు పోలింగ్ అధికారులు కీలకపాత్ర పోషించాలన్నారు. యూనిట్‌లలో సాంకేతిక సమస్యలు తలెత్తితే ఏలాంటి చర్యలు తీసుకుంటారు అని పోలింగ్ అధికారులను ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. ఎన్నికల విధులకు సంబందించి ప్రతి విషయాలు బెక్‌లెట్ రూపంలో అందించడం జరిగిందని, దానిని చదువుకుని అవగాహన పొందాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే వారికి పోస్టల్ బ్యాలెట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని, తమకు కెటాయించిన విధులు సక్రమంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ భిక్షపతి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ విధుల నిర్వహణ: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్




**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల విధులను నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఎన్నిలక పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్ర, ఆర్.బాలకృష్ణన్, డిజిపి అంజనీకుమార్, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ వీడియోకాన్ఫరెన్స్‌లో హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సమావేశంలో నోడల్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.



## స్వీట్ హౌస్‌లపై ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



**భువనగిరి ప్రభాతవార్త :** పట్టణంలోని పలు స్వీట్ హౌస్‌లపై ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం.సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ స్వాతిలు ఆకస్మికంగా దాడులు జరిపారు. స్వీట్ హౌస్‌ల అపరిశుభ్రత గమనించి శుభ్రంగా ఉంచాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వారి దగ్గర నుండి శాంపిల్స్ సేకరించి హైదరాబాదులోని టెస్టింగ్ ల్యాబ్‌కు పంపించారు. సేకరించిన ఆహార శాంపుల్స్ కల్తీ అని తేలినట్లయితే దాని ఆధారంగా చట్టపరమైన చర్యలు ఉంటాయని, ప్రజలకు అందించే ఆహారపదార్ధాలు కల్తీ లేకుండా ఆరోగ్యకరంగా ఉండాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ హెచ్చరించారు.



## నేడు నామినేషన్ వేయనున్న కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ రెడ్డి

**భువనగిరి ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి రేపు ఉదయం 9 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకుని, 11 గంటలకు పడమటి సోమవారంలోని లింగ బసవేశ్వర స్వామిని దర్శించుకుని, అనంతరం 12:30 గంటలకు భువనగిరి ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని, కిసాన్ నగర్ దర్గాలో, చర్చ్‌లో ప్రార్ధనలు చేసి, 1 గంటకు భువనగిరి పాత బస్టాండ్ సాయిబాబా టెంపుల్ నుండి ర్యాలీ బయలుదేరి ఆర్డీఓ ఆఫీస్‌లో నామినేషన్ వేస్తారు అని పార్టీ నాయకులు తెలిపారు.

